VISALAANDHRA Phone No 75301 **** Regd No H/V. 4.

విశాలాంధ్ర

705148

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

ఉచితంగా మీకో పుస్తకం!!!

ముచ్చటైన మూడు రంగులతో ఆకర్షణీయంగా ముద్రింపబడి భగవత్స్వరూపుడైన ఎన్టీఆర్ జీవిత చరిత్ర, ఆయన బోధలు తెలిపే ఓ అందమైన పుస్తకం మీరు ఉచితంగా పొందదలచుకుంటే మీ చిరునామా మాకు తెలుపండి పోస్టు ఖర్చులు కూడా మేమే భరించి మీకా పుస్తకాన్ని ఉచితంగా పంపుతాము.

ఎస్. జాన్‌డేవిడ్ (V A) పోస్టుబాక్స్ నెం 12.
చిలకలూరిపేట, గుంటూరు జిల్లా.

సంపుటి 26 సంచిక 269 | విజయవాడ 24—1—1977 సోమవారం | 6 పేజీలు 30 పైసలు

రాష్ట్రంలో 10 లోక్‌సభ స్థానాలకు కమ్యూనిస్టుపార్టీ పోటీ

ప్రజాతంత్రశక్తుల ఐక్యత పటిష్టతకు సాధనంగా ఎన్నికల పోరాటాన్ని వినియోగించుకోవాలని ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యవర్గం పిలుపు

మరి రెండు, మూడు సీట్ల విషయం పరిశీలన; మాసాంతంలో తుది జాబితా

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్ జనవరి 23

కేవలం తన సొంతబలం ప్రాతిపదికపై వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 10 స్థానాలలో పోటీ చేయడానికి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం తాత్కాలికంగా నిర్ణయించింది.

మరో రెండు మూడు స్థానాల విషయం కూడా పరిశీలనలో ఉంది.

ఈ నెల 24,25 తేదీలలో కేంద్ర కార్యవర్గం సమావేశం ముగిశాక అంతిమ జాబితాను విడుదలచేయడం జరుగుతుంది.

పోటీచేయడానికి తాత్కాలికంగా నిర్ణయించిన లోక్‌సభ స్థానాలు :

1. కడప (ప్రస్తుతం కమ్యూనిస్టుపార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానం)
2. నిజామాబాద్
3. అమలాపురం (తూర్పు గోదావరి జిల్లా)
4. నరసాపురం (పశ్చిమ గోదావరి జిల్లా).
5. విజయవాడ
6. గుంటూరు జిల్లాలో ఒక స్థానం.
7. ఒంగోలు
8. కమ్మం
9. నల్గొండ
10. [illegible]నగర్.

ఈ నెల 20 నుంచి 23 వరకు శ్రీ కె. మహేంద్ర అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగినట్లయితే [illegible] పద్ధతులు చేసుకోడానికి కమ్యూనిస్టుపార్టీ ప్రయత్నిస్తుందని పత్రికా ప్రకటనలో వివరించారు.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య రాజకీయ నివేదిక ఇచ్చారని ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా మార్చిలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా రాష్ట్రంలోని పరిస్థితిపై కార్యవర్గం చర్చించింది.

గడువు ప్రకారం మార్చిలోనే ఎన్నికలు జరపాలని కమ్యూనిస్టుపార్టీ డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎన్నికలు జరపాలని తీసుకున్న నిర్ణయం రాజ్యాంగానికీ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికీ అనుగుణంగా వున్నదని ప్రకటన పేర్కొంది.

అత్యవసర పరిస్థితిని ఎత్తివేయాలని, రాజకీయ బైదీలను విడుదల చేయాలని స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలుజరగడానికి అనుకూలమైన వాతావరణాన్ని మరింత పటిష్టపరిచేందుకు పౌరహక్కులను పునరుద్ధరించాలని కార్యవర్గం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

శ్రీ పార్మర్‌కు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం అనుమతి రాజీనామా చేయటానికి

న్యూఢిల్లీ, జనవరి 23

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయటానికి హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్ పార్మర్‌కు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం అనుమతి ఇచ్చినట్లు తెలుస్తున్నది

త్వరలో శ్రీ పార్మర్ రాష్ట్రపతికి తన రాజీనామాను అందజేయనున్నారు.

ఇది ఇలా వుండగా నూతన నాయకుని ఎన్నుకునే నిమిత్తం హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ జనవరి 28 న సమావేశం కానున్నది.

కార్మికులకు నిర్ణాయక బోర్డుల్లో ప్రాతినిధ్యం

— కార్మిక మంత్రి శ్రీ రఘునాథరెడ్డి వెల్లడి

బెంగుళూరు, జనవరి 22

ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రస్తుతం షాప్ ఫ్లోర్, సంయుక్త మండలి స్థాయిలో వున్న కార్మికుల ప్రాతినిధ్యాన్ని నిర్ణయాలు చేసే బోర్డుల స్థాయికి కాలక్రమంగా విస్తృతం చేయడం జరుగుతుందని కేంద్రకార్మికమంత్రి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి [illegible] అర్థించాయని తెల్పారు.

ప్రభుత్వరంగం ప్రవేటు రంగంలోని యాజమాన్యాలు ఉత్పత్తి వ్యవస్థలో కార్మికులు భాగస్వాములన్న విషయాన్ని గుర్తించాల్సివుంటుంది, ప్రత్యేకించి ప్రభుత్వరంగ [illegible] యాజమాన్య వ్యక్తులుకూడా [illegible] కనుక అతను కార్మికుల [illegible]

రు. 13 లక్షల గుప్తసంపద పట్టివేత : తూ॥ గో॥ జిల్లా గ్రామంలో

హైదరాబాదు జనవరి 23

తూర్పుగోదావరి జిల్లాలో ఒక మారుమూల గ్రామంలో వున్న అన్నదమ్ములైన నలుగురు వడ్డీవ్యాపారస్తుల ఇళ్ళపై ఇటీవల ఆదాయపు పన్ను అధికారులు దాడి జరిపి రు. 13 లక్షల గుప్త సంపదను పట్టుకున్నారు.

వారు సంపాదించిన భూముల్లో పగం కౌలుకట్టుల ద్వారా వచ్చినవేనని, ఆ గ్రామంలో ప్రతిఒక్కరు ఆ అన్నదమ్ములకుండి అప్పు తీసుకున్నవారేనని ఆదాయపు పన్ను కమిషనర్ శ్రీ కె. రామారావు తెలియచేశారు.

ఈ గ్రామం సంపన్నవంతమైన కోస్తా ప్రాంతంలోవున్నా టెలిఫోన్, బస్సుసౌకర్యం లాంటి అన్ని సౌకర్యాలుకూడ లేనివిఆయన తెలిపారు.

మొత్తం గ్రామం ఈ వడ్డీ వ్యాపారుల గుప్పిట్లో ఇరుక్కుని వుందని అన్నారు.

తూర్పుగోదావరి జిల్లాలో దాడి పెట్టిన కరెన్సీ నోట్లలో రు. 12 వేల కరెన్సీ నోట్లు పాడైపోయాయి. మరొక 60 వేల కరెన్సీ నోట్లు వెర్ వేరే తలుపులలో దాచి పెట్టడం జరిగిందని, వాటిని అధికారులు బయటకు తీశారని ఆయన తెలిపారు.

ఇంకా బంగారం, ప్రాంసరీ నోట్లు వగైరాలు కూడా దొరికాయని చెప్పారు.

బోస్‌కు నివాళులు

న్యూఢిల్లీ, జనవరి 23

సుభాష్‌చంద్రబోస్ 81వ జయంతి సందర్భంగా జరిగిన సభలో పలువురు వక్తలు ప్రసంగిస్తూ ఆయనకు నివాళు లర్పించారు

రాజ్యసభలో కాంగ్రెస్‌పక్ష ఉపనాయకులు శ్రీ రణధీర్‌సింగ్ ప్రసంగిస్తూ నేతాజీ గొప్పవిప్లవకారుడని, స్వాతంత్ర్యపోరాటంలో ఆయన నిర్వర్తించిన పాత్రకుగాను భారతజాతి ఆయనకు రుణపడి వున్నదని అన్నారు.

రైల్వే భద్రతాదళాలకు అవార్డులు

న్యూఢిల్లీ, జనవరి 23

అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించినందుకు గాను రైల్వే భద్రతా దళాలకు చెందిన ఆరుగురికి రైల్వే మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి నేడిక్కడ జరిగిన ప్రత్యేక ఉత్సవంలో 1976 రిపబ్లిక్ దే అవార్డులను బహూకరించారు.

సమర్థవంతంగా ఉద్యోగ బాధ్యతలను నిర్వహించిన మరో ముగ్గురు రైల్వే అధికారులకు 1975వ సంవత్సరపు స్వాతంత్ర్య దినోత్సవ అవార్డులనుకూడా బహూకరించారు.

రైల్వేస్టేడియంవద్ద ఏర్పాటుచేసిన ఈ పుత్సవంలో రైల్వే భద్రతా దళానికి చెందిన వివిధ బ్రాంచీలవారు పాల్గొన్నారు. భద్రతాదళాల గౌరవవందనాన్ని శ్రీ త్రిపాఠి స్వీకరించారు.

బాంబే హైకి మొత్తం రిగ్గుల తరలింపు

నూనె, ఖనిజ వాయువుల కమిషన్‌కు శ్రీ మాలవీయ సూచన

న్యూఢిల్లీ, జనవరి 23

అరేబియా సముద్రంలో ప్రస్తుతం పని చేస్తున్న అన్నిరిగ్గులనుబాంబే హై ప్రాంతంలో నూతనంగానూనెవనరుల అన్వేషణకు తరలించాలనిందిగా కేంద్ర పెట్రోలియం మంత్రి శ్రీ కె. డి మాలవీయ నూనె, ఖనిజవాయు కమిషన్‌కు విజ్ఞప్తి చేసినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

బాంబేహైలో ముమ్మరంగా నూనె వనరుల అన్వేషణలకు సంబంధించి మంత్రి నూతన వ్యూహంలో యిదొక భాగం. బాంబేహైలో ఉత్పత్తి, అభివృద్ధితోబాటు యీ అన్వేషణ కార్యక్రమాలు కొనసాగుతాయి.

బొంబాయిలో యిటీవల వర్యటన సందర్భంగా,బాంబేహైప్రాంతంలో నూతన నూనె వనరుల బావులను అన్వేషించాల్సిన తక్షణావశ్యకతపై కమిషన్ ఉన్నతాధికారులతో శ్రీ మాలవీయ చర్చలు జరిపారు.

ఆ ప్రాంతంలోని అనేక నూతన బావులలో నూనె లభించే అవకాశాలు బాగావున్నాయని ఆయన తన దృఢమైనఅభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

ప్రస్తుతం పశ్చిమ కోస్తాలో అయిదు రిగ్గులు నూనె అన్వేషణ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి. అవి 'సాగర్ పవన్' 'గెట్టీస్ బెర్గ్' 'దర్బార్ హాల్' 'షెవర్లా' 'హాకన్ మ్యూగ్నస్'. ఈ రిగ్గులు ప్రస్తుతం బేసిన్ ప్రాంతంలో పని చేస్తున్నాయి. వాటిని యిప్పుడు బాంబేహై ప్రాంతానికితరలిస్తారు.

బాంబేహైలో వుత్పత్తి ప్రస్తుతంరోజుకు 20 వేల బ్యారెల్‌లకు చేరుకుంది. 1978 చివరినాటికి వార్షిక ఉత్పత్తి రేటు రెండు కోట్ల టన్నులకు చేరుకుంటుందని భావిస్తున్నారు.

నీలోఖేరి [హర్యానా], జనవరి 23

అత్యవసర పరిస్థితి ప్రకటించబడిన అనంతరం దేశంలోని వివిధ రంగాల్లో అభివృద్ధి జరిగిందని రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ అన్నారు.

పెద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

గ్రంథ సమీక్ష

మహారాణి

మూలం:
దివాన్ జర్మనీదాస్,
రాకేష్ భాన్‌దాస్
అనువాదం:
డాక్టర్ పి. వి. చలపతిరావు
ఎం. ఏ., పి. హెచ్. డి.,
మూల్యం: రు. 10-50

బాలాజీ బుక్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ
3-2-824/7, అర్య సమాజ్ ఎదుట,
సుల్తాన్ బజార్, హైదరాబాదు-27

* * *

రాయుని ప్రేమపురాణాలను(కాదుకాదు) చిత్రవిచిత్ర కామకలాపాలను రచయితలు ప్రత్యక్షానుభవంతో గుదికూర్చిన నెన్నెషిఫెల్ గ్రంథమిది ఈ రచయితలే ఇంతకుముందు 'మహారాణా' అన్న మరో పుస్తకం ఘనుల వంటివే రాసివున్నారు. అది జనుళ్ళప్రచారం పొందడం, రాయల్టీలను విశేషంగా ఆర్జించి పెట్టడమే యీ పుస్తకరచనకు విరిచిప్రోత్సహించి వుండాలి.

శతాబ్దాల్లో రాజుల కామకలాపాలను వర్ణించడంతో రాటు, సమాజపు ఆటవిక దశనుంచి యీనాటి నాగరికదశ దాకా స్త్రీ-పురుషులకి మధ్య సంబంధాలు, వివాహ వ్యవస్థ నీతినియమాలు, సమాజంలో స్త్రీ స్థానం ఏ విధంగా పరిణామం చెందుతూ వచ్చింది కూడా రచయితలు యీ పుస్తకంలో అభివర్ణించారు.

అనాగరిక దశలో ఎటువంటి నీతినియమ విరుద్ధమైన ప్రవర్తన వుండేదో ఈ 20 వ శతాబ్దంలో కూడా దాదాపుగా అటువంటి విశృంఖల ప్రవర్తన అమల్లోకి వస్తున్నట్లు రచయితలు అభిప్రాయ పడ్డారు. తమ యీ అభిప్రాయాన్ని రుజువు చేసే అనేక ఘటనలను వీరు యీ పుస్తకంలో చిత్రించారు. స్కాండినేవియన్ దేశాల్లో, ఫ్రాన్సు, అమెరికా మొదలైన పెట్టుబడిదారీ దేశాల్లో ముఖ్యంగా పంపన్న వర్గాల్లో ప్రబలంగా వ్యాపించి యున్న అనీతికర ప్రవర్తనను రచయితలు యిందులో చిత్రించారు. ఇటీవలి హిప్పీ ఉద్యమాన్ని గురించి తర్కించారు.

అందుకు భిన్నంగా సోవియట్ యూనియనులోను, పోలండు, చెకోస్లవేకియా, రుమేనియా, యుగోస్లావియా మొదలైన సోషలిస్టు దేశాల్లో స్త్రీ, పురుష సమానత్వం వ్యూహరీగా అమల్లో వుండటాన్ని కూడా రచయితలు గుర్తించి పేర్కొన్నారు. మాతృత్వం వహించిన స్త్రీకి సోవియట్ యూనియన్‌లో యివ్వబడే గౌరవాన్ని, పనిమందికి మించివంతాలంగనే స్త్రీలకు ఆర్థికి అవ్ సెటర్నిటీ [illegible] పై అధికారం [illegible] సాధనల స్థాయికి చెందినవారు కాక పోవ ఉమే' పేజి 242) అంటారు.

"నేను మానవజాతికి కావలసినది గొప్ప మార్పు. అంతరంగికమైన మార్పు, పదార్థ భావంతో కూడిన జీవితంలో బాహ్యమైన మార్పు" (పేజి243 అంటారు. ఈమార్పు సోషలిస్టు సమాజంలో మాత్రమే సాధ్యమని పేరే చెప్పనక్కర్లేదు.

మూలరచయిత 'విరువమానమైనశైలి'ని గురించి ప్రకాశకులు పేర్కొన్నారు కాని అనువాదంలో అది సమూలంగా నిర్మూలింప బడింది. అనువాదం ఎలా వుండకూడదో అన్న దానికి యీ అనువాదం విదర్శనంగావుంది.

తన తండ్రి రాసుకున్న నోట్సు నుండి ఈ పుస్తకాన్ని కూర్చిన రాకేష్ భాన్ దాస్ పాఠకులకు తెలిసిన 'రాణీ టూస్సీ లక్ష్మీబాయి' జీవితాన్ని యీ పుస్తకంలో గుది గుచ్చి వుండాల్సింది కాదు

బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తమ ఆధిపత్యాన్ని భారతదేశంలో గట్టిగాపాతుకొల్పేందుకు, మహారాణుల దౌర్బల్యాలనూ ఎలా వాడుకున్నారో వివరించే ఘట్టాలు అనక్తికరంగా వున్నాయి.

--ఉ మా రాణి

చీకటి

త్వరగా తరలండి

కథలు: ప్రచురణ: పురోగామి
వెల: రు. 3 లు
ప్రచురణ:
D – 18/15 Adyar Avenloc
J. J. T QUARTERS
MADRAS.600036
ప్రతులకు:
ప్రగతి పబ్లిషింగ్‌హౌస్
ఏలూరురోడ్డు, విజయవాడ-2

వివిధ రచయితలు వ్రాసిన 14 కథానికలు, మరికొన్ని మినీ కథానికల సంకలనం ఇది. మంచి కథానికలు అరుదుగా దొరుకుతున్న కాలంలో దాలావరకు మంచి కథానికల్ని అందించారు మొదటికథ శ్రీ మోనిదేవి దుర్గాప్రసాదరావు చీకటి. జీవితంలోని ఒక భాగంపై చిహ్నాంగ వీక్షణ.

శ్రీ పి. ప్రభాకరరావుగారి 'పునర్జన్మ' ఈ సంకలనం అంతటికీ అమూల్యమైన కథానికగా కాపుపోగొట్టుకున్న రాజు తడుక్కోడానికి ఇష్టపడడు తోళ్ళ పారిష్ చేసి బ్రతుకుతూ సంగాడు. అ [illegible] వ్యక్తి [illegible] వ్యవస్థపై అధికారం [illegible] పంచి [illegible]

'ఖమ్మం కళాపరిషత్తు' నాటక పోటీలు

ఖమ్మం "కళాపరిషత్తు" ఆధ్వర్యాన యీ సంవత్సరంలో రెండవ దాదా రాష్ట్ర తెలుగు నాటక పోటీలు జరిగాయి.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి 11 నాటక సమూహాలు పాల్గొన్నాయి.

నాటకోత్సవాలు జరుగుతున్న ఆంధ్ర బాలికోన్నత పాఠశాల ఆవరణ యావత్తూ ప్రత్యేకంగా జానియానాలుపేసి తక్కగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులకు వసతి భోజన, వసతి ఏర్పాటు చేశారు. ప్రేక్షకుల సౌకర్యంకోసం అవ్వటనే టీ స్టాలు, అల్పాహారాల ఏర్పాటులూ వాటుగా చిన్న పిల్లలకు ఉచితంగా పాలుయిచ్చే సౌకర్యం కూడా కలిగించారు.

ఈ ఉత్సవాలను పట్టణ ప్రజలేగాక పరిసర ప్రాంతాలనుంచి వచ్చి 10 వేల మంది ప్రేక్షకులు తిలకించారు

తుపాను బాధితుల కోసం

జమున, మురళీమోహన్

చివరి రోజు 9వ తేదీ నాడు కనుల పండుగగా జరిగిన కార్యక్రమంలో ప్రఖ్యాత సినీనటి "కళాభారతి" శ్రీమతి జమున, సినీనటుడు మురళీమోహన్ పాల్గొని ఉత్సవాలకు ఎంతో శోభ నిచ్చారు.

ఈ సందర్భంలో జమున ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవలనే ఆంధ్రదేశంలో జరిగిన తుపాను బీభత్సంవల్ల అనేకమంది ప్రజలు ఆహారనష్టాలికి గురై యీ రాష్ట్ర సోదరత్వ పాసు బాధితులకోసం ముఖ్యమంత్రి నిధి క్రింద కళాభిమానులైన ప్రేక్షక మహాశయులు తమ వంతు కర్తవ్యాన్ని నెరవేర్చుతూ తోచినంతగా సహాయం చేయమని విజ్ఞప్తి గావించి అప్పటికప్పుడు తాను, తన సహోదరుడైన మురళీ మోహన్‌లు తొలి కట్టుకొని ప్రేక్షకులలో తిరిగారు అరగంటలో మొత్తం 80 8 రూపాయలు వసూలయ్యింది. ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి నిధి క్రింద అన్నా చెప్పుతున్నట్టుగా శ్రీమతి జమున హర్షధ్వానాల మధ్య సభలో ప్రకటించారు శ్రీమతిజమున తొలిలో వడిన ఒక బిస్కెట్‌పొట్లాన్ని వేలం వేయగా శ్రీ గోళ్ళ సూర్యందాన్ని రు. 100 రూపాయలకు కొన్నారు.

బహుమతి ప్రదానం

ఆరోజు జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఖమ్మం అడిషనల్ యస్. పి. శ్రీ కె. రామచంద్రరావు అధ్యక్షత వహించారు. పోటీలలో గెలుపొందినవారికి శ్రీమతి జమున బహుమతులు పంచారు.

డాక్టర్ రాజారావు మెమోరియల్ అడ్డు ఎకాడమి విజయవాడివారి "మందువాలగిరి"కి మొదటి బహుమతి, స్నేహ సమాజ్ ఖమ్మం వారి "క్షీరసాగర మథనం"కు రెండవ బహుమతి, కళాధర హైదరాబాదువారి "శ్రీమన్ - శ్రీవల్లి"కి తృతీయ బహుమతి లభించింది

"కనక పుష్పరాగం"లో నటించిన [విజయవాడ] శ్రీమతి ఆలపాటి లక్ష్మి, "నాగలోకిత"లో నటించిన శ్రీ బి. వి. రమణమూర్తి [విజయవాడ] "క్షీరసాగరమథనం"లో భయంకరాచారిలను ఉత్తమ నటీనటులుగా విజయశ్రీ శ్రీ డి. యస్. నారాయణ, ("సంఘం చెక్కిన శిల్పం"), ఉత్తమ దర్శకునిగా "మందువాలగిరి" యూనిట్‌కు, ఉత్తమ రచయితగా (క్షీరసాగరమథనం) శ్రీ హరవాదరావు, ఉత్తమ క్యారక్టర్ యాక్టర్‌గా శ్రీ అబ్బూరి నుబ్బారావు (సంఘం - శరణం-గచ్ఛామి) హాస్యానటుడు. యింకా పలువురికి ప్రత్యేక బహుమతులు యిచ్చారు.

మొదటి బహుమతి క్రింద రు 1,000, రెండవ బహుమతికి రు. 1000, మూడవ బహుమతికి రు 750, నగదు యిచ్చారు. న్యాయ నిర్ణేతలుగా శ్రీ రాజారావుదాసు వ్యవహరించారు

తొలుత కళా పరిషత్తు కార్యదర్శి శ్రీ వి. వి. అప్పారావు (అడిటర్) అతిథులకు స్వాగతం పలికారు. శ్రీమతి జమున రమణారావు, శ్రీ మురళీమోహన్, శ్రీ జి. రామమూర్తి, శ్రీ అంగా సుందరం, శ్రీ ఏ. వెంకటేశ్వరరావు ప్రసంగించారు.

రాష్ట్ర కవ్వర్తిక కార్పొరేషన్ చైర్మన్ శ్రీ హుట్కూరి గోపాల్‌రావును యీ వేదికపైన సన్మానించారు

జి. రాఘవయ్య.

'కళా దర్బార్' నాటికల పోటీలు

కళా దర్బార్ ఆధ్వర్యాన సంక్రాంతి సందర్భంగా యీనెల 11, 12 తేదీల్లో వీరేశలింగం టౌను హాలులో నాటికల పోటీలు, డా॥ గరికిపాటి రాజారావు నైట్ జరిగాయి.

పోటీల ప్రారంభసభకు ప్రముఖ జర్నలిస్టు శ్రీ మహతి అధ్యక్షతవహిస్తూ నాటకాల వల్ల ప్రేక్షకుల ఉత్సుకత పెంగాలంటే ప్రజల సమస్యలపై నాటకాలు రావాలని, ప్రజలు వాటినే ఆదరిస్తారని అన్నారు.

డా. ఏ. సీతారామశర్మ పోటీలకు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీయుతులు పోతుల వీరభద్రరావు, వి. వి. వీరాచారి, అల్లు భాస్కరరావు, కన్నగంటల మల్లికార్జునరావు కందుమర్తి శ్రీరాములు ఈ సందర్భంగా మాట్లాడారు. శ్రీ లొబుగు అప్పాజీ స్వాగతం చెప్పారు.

డా॥ రాజారావు సంస్మరణ

రెండవరోజు కార్యక్రమంలో స్వర్గీయ నాటికల మేటి జరుపుటకు నిశ్చయించారు.

రంగస్థలి

ఇనమడుగులో ప్రజానాట్యమండలి

నెల్లూరుజిల్లా ఇనమడుగులో యీ నెల 16 న ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి శాఖ ప్రారంభింపబడింది.

ఈ సందర్భంగా శ్రీ యస్. రమణయ్య అధ్యక్షతన సభ జరిగింది జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షులు శ్రీ జమాల్ సభను ప్రారంభిస్తూ ప్రజానాట్యమండలి విశిష్టతను వివరించారు.

జిల్లా కార్యదర్శి శ్రీ అమర్‌నాథ్, సహాయ కార్యదర్శి శ్రీ చంద్రమోహన్ లక్ష్యాలు, ఆశయాలు వివరించారు.

శ్రీ కె. వెంకయ్య వందన సమర్పణ చేశారు

సభానంతరం ప్రదర్శించబడిన "ప్రజా జీవులు", "పడుచు కోవాలి" నాటికలలో ఉత్తమంగా నటించిన శ్రీ యం. వి. రమణయ్యకు, యస్. జయరాజ్ రేగుంటపాడు గ్రామ ప్రజానాట్యమండలి తరఫున బహుమతులిచ్చారు.

సభ ప్రారంభంలో గంగవరం ప్రజానాట్యమండలి సభ్యులు శ్రీ వి. సుందరయ్య దేశభక్తిగీతాలు పాడారు.

శ్రీమతి అలమేలుమణి గానసభ

చిదుగైన గాత్రంలో, వివిధ వాగ్గేయకారుల కృతులను గంటన్నర సేపు గానం చేశారు శ్రీమతి అలమేలు మణి.

"కళావతి" రాగంలో "చిన్నవాటిన" - త్యాగయ్య కృతితో అరంభించి, "ధర్మపతి" రాగంలో "భజన సేయువే" - వాసుదేవాచారి కృతిలో విహరించి, "పరమహంస"లో "సారేరి" రాగాలలో సాగి "షెహనా", "ఖమాస్"లో కీర్తన, "ఆనందభైరవి"లో వినిపించి "దుర్గ"లో పదారిపబ్రహ్మేంద్రుల నర్పించి "మందార్" తిల్లానాలో ముగించారు.

షెహనాలో క్షేత్రయ్య పదం, ఖమాస్‌లోని ముత్తయ్య అయ్యర్ జావళి కచ్చేరీ కంఠటికి వన్నెతెచ్చాయి శృంగార రసప్రధానమైన ఈ రెండంశాలు అందవందాలు చిందిస్తూ శ్రోతల హృదయాలు పొంగాయి.

"సారేరి" ఆలాపనలో వేసిన మెరికలు, విరిచిన విడుపులు, హైస్థాయిలో అనాయాసంగా సాగిన నెరవు "చిన్నవాటిన"లో వినిపిన స్వరపరుపు చక్కగా వున్నాయి. మొత్తం మీద చూస్తే తెలుగు పదజాలపిడి అంతగా రాణించలేదనిపిస్తుంది.

శ్రీ గోపాలం పుటవాదన మధురంగా వుంది వయస్సులోనే కాక, వాదనలోకూడా పెద్ద వారుగా వున్నారు వీరు. శ్రీ నీతాలం మృదంగం అయిదద్దంగా శబ్దించింది. అది తాళంలో చీ దురుపు అయినప్పటికీ వీవా-నేతా నా అన్నంత పోటీగా సాగి వీరి వాదన కౌశలతకు నిదర్శనంగా నిలిచింది. అనుసరణలోను, ఆలాపనలోను శ్రీరామ మోహనరావు వాయులీనం రమ్యంగా పలికింది. గాయని వేసిన ప్రతి మెరికనూ, చుట్టిన ప్రతిచుట్టనూ స్వరాలను సమస్థాయిలో శబ్దించింది.

శ్రీ కన్నన్ వేణుగానం

మధురమైన గాత్రంతో, చక్కని సాహిత్యంతో గాత్రకచ్చేరి చేసే మెప్పించటం కన్నా, సంగీత, సాహిత్యాలు రెంటినీ ఒక్క వాద్యంపైన పలికించి మెప్పించటం క్లిష్టము-కష్టము అనప్రక్రియ. ఈప్రక్రియను ఒక్క వేణువుపై తనకు గల ప్రావీణ్యంతో గానంచేశారు శ్రీ కన్నన్.

"బైరవి" రాగంలో శ్రీ అప్పయ్య వర్ణంతో మొదలైంది. ఈ వేణు గాన సభ. "శ్రీ మహాగణపతి - కృతిలో నెరపిన నెరవు "బేగడ"- రాగాలాపన, "హంస"-రాగంలో వినిపించిన స్వర విన్యాసం ఎన్న దగినవిగా వున్నాయి.

విద్వాంసులైన శ్రీ దండమూడి, శ్రీ అన్నవరపు వారి మృదంగం. వాయులీనాలు కచ్చేరీ రక్తి కట్టించడానికి దోహదం చేశాయి.

అకాశవాణి విజయవాడ కేంద్రం పై రెండు కచ్చేరీలను జనవరి 20న స్థానిక రోటరీ అడిటోరియంలో ఏర్పాటుచేసి, అందరికీ ఉచిత ప్రవేశం కల్పించటం అభినందిత దగ్గది. ప్రారంభంలో ఆకాశవాణి ప్రతినిధి స్వాగతం చెప్పి కళాకారులను పరిచయం చేశారు.

భీమవరంలో ఇటీవల నిర్వహించబడిన రామకృష్ణప సన్మానం జరిగిన సందర్భంగా షీల్డు బహూకరిస్తున్న సబ్ కలెక్టరు శ్రీ రమాకాంతరెడ్డి.

ప్రజల మన్ననలందుకున్న 'గాలివాన' ప్రదర్శన

సహృదయ కళాసమాఖ్య [రాపురింగేశ్వర నగర్, పటమట] విజయవాడవారు తమ నాటకసంస్థ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ అర్. ఏ. ఎస్. రామస్వామి రచించిన 'గాలివాన' నాటకాన్ని ప్రదర్శించారు.

రచన రీత్యాకూడా ప్రదర్శన విలువలు మెండుగా, సమస్యాదిలం దండిగా వున్న యీ నాటకాన్ని శ్రీ మొక్కపాడి రంగారావు దర్శకత్వంలో, శ్రీ యెన్నం రాంబాబు నిర్వహణలో ప్రతిభావంతంగా ప్రదర్శించి సంక్రాంతి సందర్భంగా జరిగిన యీ ప్రదర్శనకు చుట్టుపక్కలనుండి వచ్చిన ప్రజల మన్నన అందుకున్నారు.

నాయకి, నాయకుల పాత్రధారులు, ముస్లిం పాత్రధారి నాటకాన్ని బాగా రక్తి కట్టించారు. ఇందులో శ్రీయుతులు జె. వరకు రామయ్య, వి. పి. శ్రీనివాస్, వంగర కోటేశ్వరరావు, వి. వి. రామారావు, శ్రీకృష్ణ, ఎ. మల్లీశ్వరరావు, చదలవాడ, టి. జి. ఎ. సాగర్, ఎ. హెచ్. మురళి, బి.వి.రాజు, దాసు, కుమారి లత సదస్యర్గంగా పాల్గొన్నారు. శ్రీ పట్టాభి రంగాలంకరణ చేశారు. శ్రీ కె. విశ్వయ్య బృందం సంగీతం అందించారు.

అనంతపురంజిల్లా ఎన్.జి.ఓ. సంఘం ఆధ్వర్యాన పోటీలు

అనంతపురంజిల్లా ఎన్. జి. ఓ. సంఘ సాంస్కృతిక విభాగం కార్యదర్శి శ్రీ కె. మల్లేశ్వరయ్య ఈ వివరాలు వ్రకటిస్తున్నారు. జిల్లా ఎన్. జి. ఓ. సంఘం, ద్వితీయ సాంస్కృతిక ఉత్సవాలు ఫిబ్రవరి 18 తేదీన నిర్వహించుటకు నిశ్చయించబడింది. రాష్ట్ర స్థాయిలో జరుగనున్న యీ ఏకపాత్రాభినయం, శాస్త్రీయ, లలిత సంగీతం, నృత్యం మిమిక్రి పోటీలలో పాల్గొనదలచినవారు వివరములకు, దరఖాస్తులకు శ్రీ కె. మల్లేశ్వరయ్య, ఎన్. జి. ఓ. సాంస్కృతిక సంఘం అనంతపురం యీనెల 31 తేదీలోపే సంప్రదించగలరు.

"సమతా సాంస్కృతి సమాఖ్య" ప్రారంభం

యువతరం వర్తమాన సాంఘిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకుంటూ "సమత"కోసం ఒకటిగా నడవాలనే ఆశయానికి అంకితమై సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో కృషిచేసే ధ్యేయంతో ఈనెల 15వ తేదీ సాయంత్రం విజయవాడలో ఒక సంస్థ ప్రారంభింపబడింది.

డా॥ టి. వి. ఎస్. చలపతిరావు ముఖ్య అతిథిగా వచ్చారు. సమాఖ్య గౌరవాధ్యక్షులు శ్రీ గీతా సుబ్బారావు సమాఖ్య ఆశయాన్ని, నిర్వాహకుని దీక్షను అభినందిస్తూ సభను పరిచయం చేశారు.

తర్వాత శ్రీ రాఘవ, శ్రీ విహారి, శ్రీ శ్రీ వేదాంతం శరద్బంధ్రబాబు, శ్రీ కాటూరి రవీంద్ర తిరిక్రమ ప్రసంగించారు. సమాఖ్య స్థాపకుడు, ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లి బాబు.

అనంతరం శ్రీ వీరాజీ యువకవి సమ్మేళనాన్ని నిర్వహించారు.

సభ ముగిసిన అనంతరం ప్రొఫెసర్ కామేశ్ ఇంద్రజాల ప్రదర్శన, శ్రీ సి. హెచ్. ప్రభాకర్ మిమిక్రి, శ్రీ శేషాయి అండ్ పార్టీ చే లలిత సంగీతం శ్రీ ఎ. ఎమ్. జె. ఆర్. కుమార్ విశ్వహిణాలతో పరాజితుడు నాటక ప్రదర్శించబడ్డాయి.

దక్షిణాఫ్రికా పోరాటానికి సోషలిస్టు, అలీన దేశాల సహకారం

విశాఖపట్టణం సభలో మూసాముల్లా విజ్ఞప్తి

విశాఖపట్టణం, జనవరి 23

దక్షిణాఫ్రికా ప్రజల విముక్తి పోరాటానికి సోషలిస్టు, అలీన దేశాలు సంపూర్ణ సహకారం అందించాలని ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ నాయకులు మూసాముల్లా విజ్ఞప్తిచేశారు. మొత్తం జనాభాలో శ్వేతజాతి జనాభా 16 శాతం మాత్రమే అని శ్వేతజాతి మైనారిటీ పాలనలో మెజారిటీ జాతీయుల ప్రాథమిక హక్కులు కాలరాయబడుతున్నాయని ఆయన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

విశాఖజిల్లా శాంతి సంప్రదాయ సంస్థ కార్యదర్శి శ్రీ యన్. గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు వాడాల గోపాలకృష్ణయ్య, ఆర్. వి. ఆర్ తుంద్రశేఖరరావు, రుద్రయ్య చౌదరి, రాఘవయ్య ప్రభృతులు ప్రసంగించారు.

విశాఖ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గురుమూర్తి ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికా ప్రజలు అన్ని రకాల పీడనకు గురవుతున్నారని, వారి విముక్తి పోరాటానికి సంపూర్ణ సంఘీభావం ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా వున్నదని ఉద్ఘాటించారు.

మూసాముల్ల తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సామ్రాజ్య వాదుల వత్తాసుతో దక్షిణాఫ్రికా జాత్యహంకార ప్రభుత్వం వందలాది మందిని పొట్టన పెట్టుకుంటున్నదని, వేలకొద్దీ మహా వేలాది మందిని అరెస్టు చేస్తున్నారని గత 18 ఏళ్లుగా 48 దేశాలకు స్వాతంత్ర్యం లభించినప్పటికీ అయినా దక్షిణాఫ్రికాకు మాత్రం ఇంకా విముక్తి లభించలేదని అన్నారు.

పోర్టు వర్కర్స్ యూనియన్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, యువజన సమ్యా నాయకులు మూసాముల్లాను పుష్పమాలాలంకృతుడ్ని చేశారు. జనవిజ్ఞాన శ్రీ పోతిన వెంకటేశ్వరరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

ప్రజా వాంఛల సిద్ధింపచేసే సాధనంగా న్యాయ వ్యవస్థ

—కృష్ణ అయ్యర్

విశాఖపట్టణం, జనవరి 23

రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రజాస్వామ్య వాంఛలను సిద్ధింపచేసే సాధనంగా పనిచేయడం అత్యావసరమని సుప్రీంకోర్టు జడ్జి వి. ఆర్. కృష్ణయ్యర్ అన్నారు. "న్యాయ వంచాయితీ వ్యవస్థ" పై సదస్సును ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో "అభివృద్ధినొందే హక్కులను"భద్రతంగా అమలు పరిచడానికి సర్వశక్తివంతమైన నిర్మాణ ప్రాతిపదిక ఏర్పాటు చేయడం అవసరమని ఆయన అన్నారు.

ఇందుకోసం భారతదేశంలో నూతన న్యాయ సాంకేతిక శాస్త్రాన్ని అభివృద్ధి చేసుకోవలసిన అవసరం వున్నదని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంత పునరుజ్జీవనం జరుగుతూంటా జాతీయ పునర్నిర్మాణం అసంభవమని శ్రీ కృష్ణయ్యర్ అన్నారు.

భారత్‌లో ఎన్నికల వార్తపట్ల కార్టర్ హర్షం

వాషింగ్టన్ జనవరి 23

ప్రధాని శ్రీమతిగాంధీ ఎన్నికల ప్రకటన పట్ల అమెరికా అధ్యక్షులు జిమ్మీ కార్టర్ హర్షంప్రకటించారు.

"భారత్ ఎప్పుడూ మా హృదయాలకు సన్నిహితంగానేవుంది" అని ఆయన అన్నారు.

గత సాయంత్రం వైట్ హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ సమావేశంలో భారత రాయబారి శ్రీ కేవర్‌సింగ్‌తో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా హర్షం వ్యక్తం చేశారు.

పరిశీలకులను నియమించిన సందర్భంగా శ్రీకేవర్ సింగ్ పట్ల జిమ్మీ కార్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మాట్లాడారని సమాచార్ కథనం జిమ్మీ కార్టర్ అమెరికన్ కాంగ్రెస్‌తో దానికి ముందు కెన్నెడీ "భారతదేశం మా హృదయాలకు దగ్గరగా వుంది" అన్నారు. లోగడ తమ తల్లి భారత్‌లోవున్న విషయాన్ని ప్రస్తావిస్తూ "భారత్‌లో మా తల్లి మా రాయబారిగా పనిచేశారు తెలుసుకదా!" అన్నారు సవ్యతా "అమెరికా భారత ప్రజలు ఎంతో ప్రేమతో స్మరించుకుంటున్నారు" అని కేవర్‌సింగ్ వివరించినట్టూరు.

అనంతరం కొంతమంది మంత్రివర్గ సభ్యులు శ్రీ కేవర్‌సింగ్‌తో మాట్లాడుతూ ఎన్నిక వార్తపట్ల హర్షం ప్రకటించారు.

"మీ ప్రధానిమీద, మీప్రజలమీద మాకు చాలా విశ్వాసం వుంది అని ఒక మంత్రి వ్యాఖ్యానించారు.

భారతదేశంపట్ల అమెరికా మైత్రీపూర్వక వైఖరి అవలంబిస్తున్నదని కార్టర్ వ్యాఖ్యలే అందుకు నిదర్శనమని అభిజ్ఞవర్గాలు అంటున్నట్లు సమాచార్ భోగట్టా.

ప్రజాస్వామ్య దేశాలపట్ల తమ దృక్పథం మైత్రీ విధానం అవలంబిస్తుందని కార్టర్, ఆయన అనుయాయులు నూతనంగా వ్యక్తం చేస్తున్నారని ఆ వార్తా సంస్థ తెలుపుతున్నది

మాస్కోలో ఎన్నికల వార్తపట్ల హర్షం

మాస్కో, జనవరి 23

అంతరంగిక భద్రతాశాఖ కింద అరెస్టుచేయబడిన 17 మంది డిటెన్యూలను ఒప్పించి ప్రభుత్వం నేడు రద్దు చేసింది.

బాంబు పేలుడులో జింబాబ్వే నాయకుని మృతి

సాకా, జనవరి 23

జింబాబ్వే జాతీయ నాయకులు జాషువా నొకోమో నిన్న ఉదయం ఇక్కడ పార్సెల్ బాంబు పేలుడులో మరణించారు.

జింబాబ్వే విముక్తి పోరాట శత్రువుల కుట్ర ఇది అని జాంబియా హోం మంత్రి అరన్ మిల్వార్ అన్నారు

దక్షిణాఫ్రికా మొకోమో ఆఫ్రికన్ నేషనల్ కౌన్సిల్ రెండవ ఉపాధ్యక్షులు జాతీయ నాయకులు జోషువానొకోమోకు చీఫ్ లెఫ్టినెంటుగా పనిచేశారు ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ అధికారులు పార్సెల్ బాంబు ప్రేలింది. ఈ సందర్భంగా మరికొంతమంది గాయపడ్డారు.

డెన్మార్క్‌లో మధ్యంతర ఎన్నికలు

కోపెన్‌హేగన్ జనవరి 23

డెన్మార్క్‌లో వచ్చే ఫిబ్రవరి 15న పార్లమెంటు ఎన్నికలు జరుగుతాయి ప్రధాని ఆంకర్ జోర్గెన్‌సన్ నిన్న పై మేరకు ప్రకటించారు

డెన్మార్క్ పార్లమెంటుకు 1975 జనవరిలో ఎన్నికలు జరిగాయి ప్రస్తుతం వున్న ప్రభుత్వానికి స్థిరమైన మెజారిటీ లేనందున మధ్యంతర ఎన్నికలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది

అరబ్‌లీగ్ ప్రధాన కార్యదర్శికి గాయాలు

కారు ప్రమాదంలో

కైరో, జనవరి 23

నిన్న జరిగిన కారు ప్రమాదంలో అరబ్ లీగ్ ప్రధాన కార్యదర్శి జనరల్ మొహ్మద్ రియాద్, ఆయన భార్యకు స్వల్పమైన గాయాలు తగిలాయని అరబ్ లీగ్ అధికారి వేడు తెలియచేశారు.

వారు నిన్న ఇంటికివస్తుండగా విరమెస్సి రోడ్‌లో ఈ ప్రమాదం జరిగింది.

కైరో శివార్లలో గల మారి పైవిక అనుపత్రిలో వారిని చేర్చారు. వారి పరిస్థితి సంతృప్తికరంగా వుందని అధికారులు తెలిపారు.

భారత-యుగోస్లావియా ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 23

భారత-యుగోస్లావియాల సాంస్కృతిక మార్పిడి కార్యక్రమానికి సంబంధించిన ఒప్పందంపై నిన్న యిక్కడ సంతకాలు చేశారు

రెండు దేశాలు విద్య, సంస్కృతి, శాస్త్రీయ పరిశోధనా సంస్థలమధ్య సన్నిహిత సహకారం అభివృద్ధికి ఈ ఒప్పందం అవకాశాలు కల్గిస్తుంది

సాంస్కృతిక సంబంధాలకు సంబంధించి రెండుదేశాలు గతంలో కుదుర్చుకున్న ఒప్పందానికి అనుగుణంగా ఈ కార్యక్రమం రూపొందించబడింది. 1977 నుండి మూడు సంవత్సరాలపాటు ఇది అమలులో వుంటుంది

ఈ కార్యక్రమంక్రింద రెండు దేశాలు విద్య, సాంకేతిక శాస్త్రం, సాంకేతిక శాస్త్రం, కళలు, సంస్కృతి, క్రీడలు, రేడియో, టెలివిజన్, దత్తచిత్ర రంగాలలో సహకరించుకుంటాయి.

భారతదేశం తరపున కేంద్ర సాంస్కృతిక శాఖ అడిషనల్ కార్యదర్శి శ్రీ వి ఎన్. టాండన్, యుగోస్లావియా తరపున భారత దేశంలోని ఆ దేశపు రాయబారి ఇవిజతోవ వాస్కిలు సంతకాలు చేశారు

స్కాలర్ షిప్‌లు మంజూరు చేయటానికి కూడా ఈ ఒప్పందం అవకాశంకల్పిస్తుంది.

కైరోకు ప్రపంచ బ్యాంకు బృందంరాక

కైరో, జనవరి 23

ఈజిప్టుకు సహాయం చేసే విషయంలో ఈజిప్టు నాయకులతో సంప్రదించేందుకు జరపటానికి ప్రపంచ బ్యాంకు ప్రతినిధివర్గం నిన్న ఇక్కడికి వచ్చింది.

ఇది ఇలా వుండగా 2 కోట్ల డాలర్లు వ్యయంకాలవిధిన పథకాలను పాటించేందుకుఅమెరికా 8లక్షల డాలర్ల సహాయంఅందజేయవచ్చునని వర్క్సామీయా వార్తా సంస్థ తెలియజేసింది.

మాజీసైనికోద్యోగుల పుత్రులకు ఉద్యోగాలు

జనరల్ రైనా ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 23

సడలించిన షరతులు ప్రాతిపదికపై ప్రతి కుటుంబం నుండి కనీసం ఒక కుమారుడి పైన్యంలో చేర్చుకోవలసిందిగా మాజీ సైనికోద్యోగులు చేసిన డిమాండ్‌ను సైనిక దళాధిపతి జనరల్ రైనా నిన్న ఆమోదించారు.

హర్యానాలో 4 రోజుల పర్యటన ముగింపు సందర్భంగా మహేంద్రపూర్ జిల్లాలోని నారనౌల్‌లో ఏర్పాటుచేసిన మాజీ సైనికోద్యోగుల సభలో మాట్లాడుతూ, ఆయన పై రాయితీని ప్రకటించారు.

ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రాకులాడకుండా తమ సొంత కాళ్ళపై నిలబడవలసిందిగా ఆయన వారికి సూచించారు

ప్రతి సంవత్సరం రిటైరయ్యే 50 వేల మంది సైనికోద్యోగులకు ఉపాధి కల్పించడం సాధ్యంకాదని ఆయన అన్నారు.

ఆత్మనిర్భరమైన స్వయం ఉపాధి పథకాలను జిల్లా సైనిక బోర్డులద్వారా ప్రభుత్వానికి సమర్పించాలని వాటికి ఆర్థికసహాయం అందిస్తుందని ఆయన వారికి తెలిపారు.

సమ్మెలు, లాకౌట్లకు సంబంధించిన మౌలిక నిబంధనల నిర్ణయం

జాతీయ ఎపెక్స్ బాడీ స్థాయీ సంఘ సమావేశంలో

న్యూఢిల్లీ, జనవరి 23

సమ్మెలు, లాకౌట్లకు సంబంధించిన మౌలిక నిబంధనలను జాతీయ ఎపెక్స్‌బాడీ స్థాయి సంఘం నిర్ణయించింది.

మొన్న సాయంత్రం స్థాయి సంఘం మొదటి సమావేశం జరిగింది. సమావేశానికి ఐ ఎన్. టి యు. సి. నాయకులు శ్రీ జి. రామానుజం అధ్యక్షత వహించారు.

సమావేశానికి హాజరైన వారిలో ఎ. ఐ టి యు. సి ప్రతినిధి భవానీరాయ్ చౌధరి, భారత యజమానుల సమాఖ్య ప్రతినిధి శ్రీ ఐ. పి. ఆనంద్, అఖిల భారత యజమానుల సంస్థ ప్రతినిధి శ్రీ కె. ఎం. మోడీ హాజరయ్యారు.

సమ్మెలు, లాకౌట్లుజరగకుండా అందుకు సంబంధించిన వారి వైఖరులో మార్పులు తీసుకురావటానికి కృషిచేయటమే స్థాయి సంఘం పాత్రగా ఉద్దేశించబడిందని సమావేశం అభిప్రాయపడింది.

అవసరమైనంతగా వున్న కేసుల విషయంలో, వాటికి సంబంధించిన వారి సమ్మె లేదా లాకౌట్లను వెంటనే రద్దుచేయాలని ఒప్పించేందుకు కమిటీ ప్రయత్నిస్తుంది.

వివాదాస్పదమైన అంశాలను రాష్ట్ర స్థాయి ఎపెక్స్ బాడీ లేదా ఆయా పరిశ్రమలకు సంబంధించిన జాతీయ పారిశ్రామిక కమిటీలు చేపట్టాలని సూచించాలని నిర్ణయించింది.

స్థాయి సంఘం వలుకుబడిని వినియోగించటానికి వీలుగా సమ్మెలు లాకౌట్లకు సంబంధించిన వివరాలను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను స్థాయి సంఘం కోరవచ్చు.

సమ్మె లేదా లాకౌట్లకు సంబంధించిన నోటీసు అందినవుడు, మధ్యవర్తిత్వం నిర్వహించటానికి తన సమక్షాన హాజరుకు భంగం కలుగకుండా అటువంటి నోటీసును స్థాయీ సంఘానికి పంపాలని ప్రభుత్వాన్ని కోరాలని సమావేశం నిర్ణయించింది. ఆ విధంగా చేసినట్లయితే స్థాయిసంఘం సమ్మె లేదా లాకౌట్లను నివారించేందుకు, విభేదాలకు సామరస్య పూర్వకమైన పరిష్కారాన్ని సాధించటానికి వీలౌతుందని తెలిపింది.

నెల్లూరుజిల్లాలో సముద్ర ఉత్పత్తుల పరిశ్రమలకు అవకాశాలు

లఘు పరిశ్రమల మంత్రి శ్రీ వై. నారాయణస్వామి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

నెల్లూరు, జనవరి 23

నెల్లూరు జిల్లాలోని కోస్తా ప్రాంతం పొడవునా సముద్ర ఉత్పత్తుల ప్రాతిపదికగల పరిశ్రమలు నెలకొల్పడానికి విశేష అవకాశాలువున్నాయనిలఘుపరిశ్రమలమంత్రి శ్రీ వై. నారాయణస్వామి పేర్కొన్నారు.

పరిశ్రమల అభివృద్ధికి ముమ్మర ఉద్యమానికి సంబంధించి నిన్న యిక్కడ టౌన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

రొయ్యలు చేపలకు పెద్ద ఎగుమతి మార్కెట్ వుందని, యాంత్రిక బోట్ల ద్వారా సముద్రపు లోతున వున్న చేపలు పట్టాలని ఆయన తెలిపారు.

నెల్లూరులో త్వరలోనే ఆటోనగరమును ఏర్పాటుచేయడం జరుగుతుందని, ఇతర జిల్లాలలో దళితవాడా కార్యక్రమంగా 9 వేల స్వయం ఉపాధి పథకాలను చేపట్టామని, తద్వారా స్థానిక పరిశ్రమలకు మార్కెటింగ్ సౌకర్యాలకు వీలు కలుగుతుందని ఆయన అన్నారు.

భాగ్యత, క్షామాలాలు వున్న వస్తువులను ఉత్పత్తి చేయవలసిందిగా ఆయన పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో పరిశ్రమలకు సంబంధించిన అర్కాహాల్, మైనం మినహా ఏ నుండి వస్తువులకు కొరత లేదని ఆయన తెలిపారు.

సరిగా పనిచేయని పరిశ్రమల పునరుద్ధరణ నిమిత్తం ఉదారంగా ఆర్థిక సహాయం చేయవలసిందిగా ఆయన బ్యాంకులకు విజ్ఞప్తి చేశారు.

చిన్న పిల్లల పాదరక్షల శాఖామంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, పారిశ్రామికవేత్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయవలసిందిగా పరిశ్రమల శాఖకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర శాసన సభ స్పీకర్ శ్రీ ఆర్. జనార్దనరామిరెడ్డి మాట్లాడుతూ, యిప్పటికే ప్రారంభింపబడిన పరిశ్రమలను పర్యవేక్షిస్తే, అనేక పరిశ్రమలు మూత పడడానికి గల కారణాలను తమగోనవలసిందిగా వాటి పునరుద్ధరణకు సాయం చేయాలని పరిశ్రమ శాఖకు విజ్ఞప్తిచేశారు.

రుణాల పంపిణీ

వివిధ పరిశ్రమలను ప్రారంభించడానికి గాను 70 మందికి జాతీయ బ్యాంకులు యిచ్చిన రుణాన్ని శాఖను ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పరిశ్రమశాఖ డైరెక్టర్ శ్రీ కె. జయరామరెడ్డి మాట్లాడుతూ, పరిశ్రమలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకునేందుకు ఒక ప్రత్యేక పర్యవేక్షణ విభాగాన్ని నెలకొల్పడం జరిగిందన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ పి.అర్జునరావుస్వాగతం చెబుతూ, జిల్లాలో మరిన్ని లఘుపరిశ్రమలను ప్రారంభించడానికి తర్కులు తీసుకోవడం జరుగుతున్నదని, కొత్త పరిశ్రమలకు పన్ని రీతో సహా మరిన్ని రాయితీలు కల్పించాలని పేర్కొన్నారు.

పరిశ్రమల అభివృద్ధిఉద్యమానికి సంబంధించి పరిశ్రమలశాఖ ప్రదర్శించిన సావనీరును కావనమండలి పత్రికా శ్రీ జి. రామచంద్రారెడ్డి విడుదల చేశారు.

ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. పాపిరెడ్డి, పరిశ్రమల అభివృద్ధిఅధికారి శ్రీ జయచంద్రుడు, నెల్లూరు స్టేట్ బ్యాంకు మేనేజరు శ్రీ ఆంజనేయులు, పారిశ్రామికవేత్త శ్రీ సుబ్బారావు తదితరులు మాట్లాడారు.

రన్నింగ్ స్టాఫ్‌కు 10 గంటల పని

వర్కర్సుయూనియన్ విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 23

రైల్వే రన్నింగ్‌స్టాఫ్‌కు 10 గంటల పని విధానాన్ని అమలుజరిపి, వారాంతపు సెలవు దినం మంజూరు చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే వర్కర్సు యూనియన్ విజయవాడ మెకానికల్ బ్రాంచి కార్యవర్గం నిన్న సమావేశమై ఒక తీర్మానంలో అధికారులకు విజ్ఞప్తి చేసింది.

ఈ సమావేశానికి బ్రాంచి ఉపాధ్యక్షులు శ్రీ యన్. కోటయ్య అధ్యక్షత వహించారు.

డీజల్ ఇంజన్లలో సీనియారిటీ ప్రాతిపదికపై డ్రైవర్లను బుక్ చేయాలని, ఇంజన్లను కండిషన్‌లో ఉంచి డ్రైవర్లకు అప్పజెప్పాలని, స్టీమ్ ఇంజన్లలో పనిచేసే డ్రైవర్లకు కూడ ట్రాలెల్లు పరపరా చేయాలని సమావేశం కోరింది.

కళాశీలకు ఫుల్ యూనిఫారం

పి. అండ్ డబ్ల్యు. విభాగంలో పని చేస్తున్న స్వీపింగ్ కళాసీలకు చిక్కట్లుగాక పాంటులతో ఫుల్ యూనిఫారం యివ్వాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

1972 లో ఐకాయువున్న ఓవర్‌టైం వేతనాన్ని చెల్లించాలని, ఇంక్రిమెంట్లు ఐకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రేషర్ వాషర్ పెన్సిల్, స్వీపర్ వంటి పెంచాలని, స్వీపింగ్ కళాసీలకు 15 రోజుల కొకసారి చీపురు పరపరాచేయాలని, డస్టర్లు, హాండ్ బ్రష్‌లు, డస్బిన్లు పరపరా చేయాలని, కాంట్రాక్టర్లకు కళాసీలను యివ్వాలని అదికారులకోరుతూ సమావేశంతీర్మానించింది.

ఈ సమావేశానికి జోనల్ అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ కె. పూర్ణచంద్రరావు, డివిజనల్ సహాయకార్యదర్శి శ్రీ ఎ. వి. ఆర్. కర్మ పాల్గొన్నారు. (వి. వి.)

రీసెర్చి

(5 వ పేజీ తరువాయి)

సంఖ్యల పేజీ పద్ధతులు రెండురకాలు. (1) బ్రిటిష్ పద్ధతి (2) అమెరికన్ పద్ధతి తెలుగు సాహిత్యంపై మార్క్స్ ప్రభావం' అనే సిద్ధాంత వ్యాసాన్ని ఉదాహరణగా తీసుకుంటే అవ్యాసాన్ని ఈ విధంగా విభజించవచ్చు.

I ఖండం

1. అధ్యాయం: మార్క్సు కాలంనాటి పరిస్థితులు (1 0 _

1 రాజకీయ పరిస్థితులు 1.1) 2. ఆర్థిక పరిస్థితులు (1 12). 3 సాంఘిక పరిస్థితులు (1 13), 4 మతసంబంధమైన పరిస్థితులు (1.14). 5. సాంస్కృతిక పరిస్థితులు (1.15).

2. అధ్యాయం: మార్క్సు జీవిత చరిత్ర (1.2) _

1. జనకం + తల్లిదండ్రులు - దేశం— కాలం (1 21).

2 బాల్యం [1 22] 3. విద్యాభ్యాసం [1.23] 4. మార్క్సు వ్యక్తిత్వం [1 24]

3 వ అధ్యాయం: మార్క్సు రచనలు. పరిచయం (1.4)

4 వ అధ్యాయం: మార్క్సు సిద్ధాంతం వికాసీకరణ [1.4]

ii ఖండం:

1 వ అధ్యాయం: మార్క్సుసిద్ధాంతం ప్రభావం. రాజకీయాలపై [2 1]

2 వ అధ్యాయం: మార్క్సు సిద్ధాంతం ప్రభావం. సమాజంపై [2 2]

3 వ అధ్యాయం: మార్క్సు సిద్ధాంతం ప్రభావం సాహిత్యంపై [2 3]

iii. ఖండం

తెలుగు సాహిత్యం (విషయం)పై మార్క్సు ప్రభావం (3.0)

1 వ అధ్యాయం: కావ్యాలలో (3.1)

2 వ " : నవలలలో (3.2)

3 వ " : కథలలో (3 3)

4 వ " నాటకాలలో (3 4)

5 వ " : ఇతర సాహిత్య ప్రక్రియలలో (3.5)

IV. ఖండం

తెలుగుభాష శైలిపై మార్క్సుప్రభావం (4 0)

ఖండం ఉపసంహారం (5 0)

కాలంలో వాడబడిన మొత్తం కొటేషన్లకు సంబంధించిన పాదటిప్పణులు అన్నియు పుస్తకం చివర చేర్చబడును. ఈ పద్ధతిలో ఒక ఇబ్బంది ఉంది ఏదైనా కొటేషన్ ఏ పుస్తకంనుండి తీసుకొన బడిందో తెలుసుకోవాలంటే పుస్తకం చివరలో ఉన్న పాదటిప్పణను చూసుకోవాలి. ఇలా చేయడంలో కొంత సమయం వ్యర్థం అవుతుంది అంతే కాకుండా చదువుకున్న విషయంయొక్క కంటిన్యుటీ కొంత దెబ్బతింటుంది. (2)అధ్యాయం చివర: ఈపద్ధతిలోఒక్కొక్క అధ్యాయానికి సంబంధించిన కొటేషన్లయొక్క పాదటిప్పణులు అన్నియు ఆ అధ్యాయం చివర ఇవబడును మొదటి పద్ధతిలోని ఇబ్బంది ఈ పద్ధతిలో కూడా వుంది. (3) ప్రతి పేజీ చివర ఏ ఈ పద్ధతి ప్రకారం ఏ పేజీలోని కోటేషన్లయొక్క ఫుట్ నోట్స్ అన్నియు ఆ పేజీ చివర యివ్వబడును. ఈ పద్ధతిలో పై రెండు పద్ధతులలో ఉన్న ఇబ్బంది కొంత వరకు తగ్గును. కాని పరిశోధన వ్యాసాన్ని పుస్తక రూపంలో ప్రింటు చేసేటప్పుడు దీనివల్ల ఎంతో శ్రమ కల్గును. పేజీలోని విషయం ప్రింటయినప్పుడు ఏ అరపేజీకో సరిపోతుంది అన్నట్లు కొటేషన్స్ సంఖ్య తదనుగుణంగా ఫుట్‌నోట్స్ సంఖ్య మార్చాల్సిన ఇబ్బంది ఏర్పడుతుంది.

(4) కోటేషన్ చివర: ఫుట్ నోట్స్‌లో కాకుండా కొటేషన్ చివరనే పుస్తకం పేరు, రచయిత పేరు మొదలగు వివరాలు పొందువర చదువును. ఈ పద్ధతిలో పై పద్ధతులలో వున్న యిబ్బందులు లేవీ వుండవు.

పాద దీపికలు రాసేటప్పుడు పాదదీపిక సంఖ్యకు ఎదురుగా పుస్తకం పేరు, రచయిత పేరు, ప్రచురణ కాలం, ఎడిషన్ సంఖ్యలు, పుటల సంఖ్య పేర్కొనాలి. ఒకే పేజీలో వరుసగా ఒకే పుస్తకానికి సంబంధించిన 2,3 ఫుట్‌నోట్స్ రాయాలి స్తే 2.3 ఫుట్‌నోట్స్‌కు ఎదురుగా డిటో సంకేతాలు (,,)వాడాలి పుటలసంఖ్య మారినట్లో దానిని వేరుగా రాయాలి పత్రికలకు సంబంధించిన పాదదీపికలు రాసేటప్పుడు పత్రిక పేరు, వ్యాసం పేరు వ్యాస రచయిత పేరు, ప్రచురణ తారీఖు పుటల సంఖ్య, కాలమ్ సంఖ్యలు పేర్కొనాలి.

బిబ్లియోగ్రఫీ గ్రంథాల పట్టిక

సిద్ధాంతవ్యాసం రాయటానికి ఏ ఏ పుస్తకాల నుండి సామగ్రి సేకరించబడిందో ఆ పుస్తకాల జాబితాను అకారాదిక్రమంలో ఈ క్రింది వివరణతో పొందుపరచాలి— [1] పుస్తకం పేరు [2] రచయిత పేరు [3] ప్రచురణకర్త. వీలయితే ఇంగ్లీషు, తెలుగు, సంస్కృతం పుస్తకాల జాబితా వేరువేరుగా ఇవ్వవచ్చును.

శబ్దాను క్రమణిక

సిద్ధాంత వ్యాసాన్ని ప్రచురించునప్పుడు ఎపెండిక్స్‌లో శబ్దాను క్రమణికను చేర్చాలి సిద్ధాంత వ్యాసంలోని ముఖ్యమైన శబ్దాలకు సంబంధించిన విషయం ఏ ఏ పేజీలలో వాడబడినవో ఇందు రాయబడును. శబ్దమునకు ఎదురుగా ఆ శబ్దము వాడబడిన పుటల సంఖ్య ఇవ్వబడును.

పైన సూచించిన పద్ధతి ప్రకారం సిద్ధాంత వ్యాసకర్త పరిశోధన పరిపూర్తి యిచే అవతికాలంలోనే అతడు పట్టభద్రతం పొందగలడు. ఇతరులకు తన వ్యాసానికి సంబంధించిన విషయ సేకరణం కల్గించి వారిని విజ్ఞానవంతులుగా చేయడంలో సహాయపడును.

ప్రతి జిల్లాలో 20 బస్సు పెట్టెలు

శ్రీకాళహస్తిలో ఆర్. టి. సి. జనరల్ మేనేజర్ వెల్లడి

శ్రీకాళహస్తి జనవరి 23

ప్రతి జిల్లాలో 20 బస్సు షెల్టర్లు నిర్మించడం జరుగుతుందని ఒక్కొక్క షెల్టర్ నిర్మాణం ఖర్చు 11 వేలు వుంటుందని ఎ. పి. ఎస్. ఆర్. టి. సి జనరల్ మేనేజర్ శ్రీ ప్రభాకరరావు ఇక్కడ విలేకరులతో అన్నారు.

ఇతర కేంద్రాల్లో కార్పొరేషన్‌కు స్థలాలు చిక్కగానే సంవత్సరం లోపలనే బస్ డిపో భవన సముదాయాల నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు.

ఇక్కడ నిర్మింపబడుతున్న బస్సు కాంప్లెక్స్‌ను పరిశీలించడానికి ఆయన వచ్చారు.

ఆయన వెంట తిరుపతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ సుబ్బారావు, కడప డివిజనల్ మేనేజర్ సూర్యనారాయణరావు, ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివ్ వెంకటనారాయణ ప్రభృతులు ఉన్నారు. బస్సుల జాతీయకరణ పథకం ప్రారంభించిన తర్వాత ప్రైవేట్ బస్సుల్లో పనిచేసే సిబ్బంది అందరికీ ఉపాధి కలిగించడం జరిగిందని ఎవ్వరికీ నిరుద్యోగం వాటపడే అవకాశం కలగలేదని శ్రీ ప్రభాకరరావు తెలిపారు.

అంతర్ రాష్ట్ర బస్సు సర్వీసుల సమన్యాయ కూటక ప్రభుత్వంతో జరిపిన చర్చలను వివరిస్తూ అంతర్రాష్ట్ర సర్వీసులను త్వరలోనే ప్రవేశపెట్టడం జరగవచ్చునన్న ఆశాభావం తనకున్నదన్నారు.

అనంతరం స్థానిక బస్ కాంప్లెక్స్ నిర్మాణం పురోగతిని గురించి శ్రీ డేవిడ్ వివరాలు తెలిపారు.

మరో నిధి ఆర్డర్

మహత్తర శక్తిగల భారతదేశపు ట్రాక్షన్ బ్యాటరీల భారీ ఎగుమతికి



రూ. 26.5 మిలియన్లకు పైగా విలువగల 2270 ట్రాక్షన్ బ్యాటరీలు, అక్టోబర్ 1977లోగా సోవియట్ రష్యాకు ఎగుమతి చేయబడుతున్నాయి. ఇదే వరుసగా ఆరవ ఆర్డర్ మరి!

మరో విషయం—3 ఏళ్ళలో సుమారు రూ. 80.0 మిలియన్ల విలువగల, కనీసం మరో 6000 బ్యాటరీల సరఫరాకు ఓ కాంట్రాక్టుపై సంతకాలు చేయబడ్డాయి.

ఒకే వరుస నుండి రూ. 106.5 మిలియన్లకు పైగా ఆర్డర్ అంటే అది ఎంతో పెద్ద ఆర్డరేగా మరి!

నిజానికి ఇది భారతదేశంలోని ఏ బ్యాటరీ కంపెనీకి లభించని పెద్ద ఆర్డర్!

గత 5 ఏళ్ళలో సుమారుగా రూ. 50 మిలియన్ల విలువగల 4000 ట్రాక్షన్ బ్యాటరీలు సోవియట్ రష్యాకు సరఫరా చేయబడ్డాయి. అంకోవారి పరిపాటిలేని నాణ్యత గురించిన మహత్తరమైన నమ్మకానికి ఇది రాజముద్ర.



మహత్తరమైన శక్తికి అంకో శక్తి

అంకో బ్యాటరీస్ లి.,
ఇంటర్నేషనల్ మార్కెటింగ్ డివిజన్,
బెంగుళూరు.

ఎన్నికల్లో పోటీకి లక్ష్య శుద్ధిలేని పార్టీల విలీనం

ప్రధాని శ్రీమతి గాంధీ హెచ్చరిక

కాన్పూరు, జనవరి 22

దేశాభివృద్ధికి, దేశపటిష్టతకు ఏమీచెయ్యనటువంటి కొన్ని జాతీయ పార్టీలు, గ్రూపుల కార్యకలాపాలు యిటీవల ప్రజలు అప్రమత్తతగా వుండాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు హెచ్చరించారు.

ఈ పార్టీలు, గ్రూపులు వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందడానికి మాత్రమే కలిశారని ఆమె చెప్పారు. ప్రజల అభ్యున్నతికి తోడ్పడే ప్రత్యేకించి అట్టడుగునున్న ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే సాంఘిక ఆర్థిక కార్యక్రమాలు లేక విధానాలు వారికి లేవు అని శ్రీమతి గాంధీ అన్నారు.

ఆమె ఇక్కడ నేటి సాయంకాలం ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, ప్రస్తుతం జాతి ముందున్న సమస్యలను అంశాలను ప్రజలు అవగాహన చేసుకొని ఏ పార్టీ అయితే సరైన పరిష్కారాలను సాధించగలదో నిర్ణయించుకోవాలని శ్రీమతిగాంధీ చెప్పారు.

ప్రతిపక్ష పార్టీలు సమస్యలను స్పష్టించి హింసాత్మక దృక్పథంతో వ్యవహరించి వుండకపోయినట్లయితే లోక్‌సభకు ఎన్నికలు చాలా కాలం క్రితమే జరిగి వుండేవని ప్రధాని చెప్పారు

నేను "ఎల్లప్పుడూ పదవిలో వుండాలని కోరుకుంటున్నానని" కొన్నిగ్రూపులు చేసిన అసత్యప్రచారపల్ల ప్రస్తుతం ఎన్నికలు విస్మరించాలని నిర్ణయించలేదు. అయితే ఎన్నికల నిర్వహణకు ఇది తగిన సమయమని భావించడమే కారణమని ఆమె పేర్కొన్నారు.

ఒకరిని సంతృప్తి పరచాలనిగాని లేక అసంతృప్తి పరచాలనిగాని ఎప్పుడూ ఏమీ చెయ్యలేదని ప్రధాని చెప్పారు 'వాటివల్ల వ్యక్తి ప్రభావాలను దృష్టిలో వుంచుకోకుండా ఏ నిర్ణయాలు చేసినా అవి జాతి, ప్రజా ప్రయోజనాల దృష్ట్యానే తీసుకున్నట్లు చెప్పారు.

కాంగ్రెసుపార్టీగాని, ప్రభుత్వంగాని ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చింది, ఇక ముందు కూడా నెరవేరుస్తుంది అని ఆమె అన్నారు మేము ఇచ్చిన హామీలు ఎప్పుడూ వెనుకకు మళ్ళేదిలేదు" అని చెప్పారు.

జాతి అభ్యున్నతికి ప్రజలశక్తి కాపాడ్డానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరిస్తూ ప్రతిపక్ష పార్టీలు తీసుకున్న కార్యక్రమాలు ప్రజలకు ప్రయోజనం కల్గించేగా వుంటే వారినుండి వచ్చే జవాబుదారీతనంగా వుండేదని శ్రీమతి గాంధీ తెలిపారు.

ప్రతిపక్షాల వారి ప్రధాన కార్యక్రమం ప్రధానిని పదవినుండి తొలగించడమే. అయితే ప్రజలు ఫలానా కోరికను ప్రజలు భగ్నం చేశారని శ్రీమతి గాంధీ చెప్పారు.

స్వాతంత్ర్యోద్యమానికి ద్రోహంచేసిన కొన్ని ప్రతిపక్ష గ్రూపులు తాము ప్రజల యెడల నమ్మకస్తులుగానూ, దేశభక్తులుగానూ నిరూపించుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆమె అన్నారు.

గుజరాత్ కిహోర్ రాష్ట్ర అసెంబ్లీలను రద్దుచెయ్యాలనిఅలాగే వాటి మెంబరు రద్దు చెయ్యాలని, డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాల దేశంలోవృద్ధిచెందిన ఆందోళనలు ఊరంగానే ఆత్మయికపరిస్థితి ప్రకటించడం జరిగింది

అల్లకల్లోలంనుండి అస్థిరీకరణనుండి దేశాన్ని రక్షించడానికి ప్రభుత్వానికి మరో మార్గం లేకపోయిందన్నారు.

ఆత్యయిక పరిస్థితి ప్రకటన అనంతరం కొంతమంది ప్రతిపక్ష నాయకులు దేశంపరిధి ఎక్కువ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. వీరు ఎప్పుడూకూడా భారతదేశ కార్యకలాపాలను అవహేళన చేశారనేని ఆమె అన్నారు.

దేశాన్ని కించపరచాలని అన్ని ప్రయత్నాలు చేశారు. ఇటువంటి వారిని దేశభక్తులుగా పేర్కొనవలసిందేనా అని శ్రీమతి గాంధీ ప్రశ్నించారు.

నెమ్మదిగా అన్ని పదవులకు కొంత మంది చెప్పుతున్న దృశ్యం నేడు నేడ్చదిన్నారు నెమ్మదిగా అంటే మరంలో నమ్మకం లేదని చెప్పగలరు.

గిరిజనుల మార్గాన్ని అనుసరించాలి

శ్రీ సంజయ్ విజ్ఞప్తి

జగదల్‌పూర్ జనవరి 22

కులతత్వం [illegible] దుర్వినియోగాల విషయంలాంటి సాంఘిక నియంత్రణ అనుసరించి గిరిజనులు చూపుతున్న మార్గాన్ని అనుసరించాలని శ్రీ సంజయ్‌గాంధీ నేడిక్కడి ప్రజలకు విజ్ఞప్తి చేశారు

ఆయన యిక్కడి అదివాసుల బహిరంగ సభలో ప్రసంగిస్తూ గిరిజనుల నుండి కొన్ని కష్టములను వారి జీవన విధానాలు నుండి నేర్చుకోవాలన్నారు.

వీరు వంకటాన్ని వ్యతిరేకిస్తారు. కుటుంబ నియంత్రణ అనుసరిస్తున్నారు అభివృద్ధికి విద్యావంతుడు పట్టణవ్యవస్థలే మార్గాన్ని సూచించాయనే విషయం నిజంకాదు అని శ్రీ సంజయ్‌గాంధీ చెప్పారు. రాష్ట్రపతి ముఖ్యమంత్రి శ్రీ ఎన్ పి. శుక్లా శ్రీ సంజయ్‌గాంధీకి స్వాగతం పలికారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద బస్తర్ జిల్లాలో 67 వేల ఎకరాలు భూమి లేని వారికి సంపత్తి చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు అనేక వేల మంది రుణ విముక్తి చట్టంవల్ల ప్రయోజనం పొందారన్నారు.

ఫిబ్రవరి 1 న ఢిల్లీలో ముఖ్యమంత్రుల సభ

ఎన్నికల నిర్వహణపై

మద్రాసు, జనవరి 22

లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు మార్గదర్శక సూత్రాలను ఫిబ్రవరి 1 న న్యూఢిల్లీలో జరగనున్న ముఖ్యమంత్రుల సమావేశం రూపొందిస్తుంది.

తదనంతరం మూడవతేదీన తమిళనాడులో జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్ల సమావేశం ఎన్నికలు జరిగిన అదేతేదీలను ఆ సమావేశంలో ఇస్తారని అధికారవర్గాల కథనం.

ఎన్నికలను సమర్థవంతంగా, క్రమబద్ధంగా, సజావుగా నిర్వహించాలని ఇక్కడి సీనియర్ అధికార్ల సమావేశంలో కేంద్ర హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఓమ్‌మెహతా నేడు చెప్పారు. రాష్ట్రగవర్నర్లు, ఆయన సహాధాదారు కూడా సమావేశానికి హాజరయ్యారు.

రాష్ట్రంలో నిర్బంధింపబడినవారికి సంబంధించిన కేసులను త్వరితంగా సమీక్షించి సాధ్యమైన త్వరలో వారిని విడుదల చేయాలని కోరారు.

మొత్తం సీట్లను గెలుచుకోగలమని దేవరాజ్ ఉర్సు

బెంగుళూరు జనవరి 22

రాష్ట్రంలోని మొత్తం 28 సీటును రానున్న లోక్‌సభ ఎన్నికలలో గెలుచుకొనగలమని కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్సు నేడు యిక్కడి ఢిల్లీ నుండి రాగానే పత్రికలవారితో అన్నారు.

1971 లో మొత్తం 27 స్థానాలకు కాంగ్రెసును ప్రజలు గెలిపించారని అయన అన్నారు.

గత బడు సంవత్సరాలలో ప్రజలకు పూర్తిగా సంతృప్తి కల్గించే విధంగా కాకపోయినా కనీసం సాధారణ సంతృప్తి కలిగే విధంగానైనా సేవ జేశామని, ప్రజలు మున్ముందు కూడా పశ్చాత్తాపంలేని వున్నారని నమ్మకం వున్నదనిఅయన అన్నారు

రానున్న సభ ఎన్నికల గురించి ప్రస్తావించగా "మా రాష్ట్రం ఎప్పుడూ ఎన్నికలకు సిద్ధంగానే వుంటుంది" అన్నారు

ఇతర పార్టీలతో పొత్తు విషయం ప్రస్తావించగా అది స్థానిక పరిస్థితులపైన ఆధారపడి వుంటుందని, కర్నాటకలో ఇతర పార్టీలతో పొత్తు కుదుర్చుకోవాల్సిన అవసరం లేదని భావిస్తున్నానని అన్నారు.

'రెండాకుల' గుర్తు మాదేనని పోటీ

అన్నాడి ఎం.కె. వాదన

మద్రాసు జనవరి 22

"రెండాకుల ఎన్నికల గుర్తు మాదేనని అన్నాడి.యం.కె నుండి వీలిబోయినూరు వాయుగుడు శ్రీ కొవాయ్ చెజియన్ అన్నారు.

"అఖిల భారత అన్నాడి.యం.కె." పేరిట [illegible] రామచంద్రన్ కొత్త పార్టీ పెట్టారు కనుక మాదే "అసలైన అన్నాడి.యం.కె" అని చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు లేఖరాశానని అయన పత్రికలవారికి చెప్పారు. అన్నాడి యం కె "ప్రధాన కార్యవర్గ"గా 1976 నవంబరు 11న జరిగిన ఎన్నికయినట్లు ఆ లేఖలో కొవాయ్ చెజియన్ చెప్పారు.

అన్నాడి యం కె లో చీలికరాకముందు 1974లో కోయంబత్తూర్, డిండిగల్ ఎన్నికల్లో అదే చిహ్నంతో పోటీ చేసిందని చెజియన్ పేర్కొన్నారు.

గత ఏడాది ఎం జి. రామచంద్రన్ పార్టీ పేరును "అఖిలభారత అన్నాడి.యం.కె"గా మార్చడంతో కొవాయ్ చెజియన్ మరికొంత మందితో పార్టీనుండి వేరుపడ్డారు.

జనతాపార్టీ పేరుతో సోషలిస్టుపార్టీ పోటీ

న్యూఢిల్లీ, జనవరి 22

ఇక్కడ సమావేశమైన సోషలిస్టుపార్టీ జాతీయకమిటీ నూతనంగా ఎన్నికైన జనతా పార్టీ పేరుతో ఎన్నికల్లో పోటీ చేసేందుకు నిర్ణయించింది.

పార్టీ ప్రజాస్వామిక హక్కులు, ప్రాథమిక హక్కులు పునరుద్ధరించి జడేందుకుమరో ఆయుధమన్న విధానంతో సోషలిస్టు పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని కమిటీ చేసిన తీర్మానంలో పేర్కొనబడింది.

టాయిలర్స్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం

మద్రాసు, జనవరి 22

తమిళనాడు టాయిలర్స్ వెల్ఫేర్‌పార్టీ నేడు కాంగ్రెస్‌లో విలీనమైంది.

జనతా పార్టీ ఎన్నికల గుర్తు సమస్య

జనసంఘ్ అభిప్రాయం

న్యూఢిల్లి, జనవరి 22

జనతాపార్టీకి ఉమ్మడి గుర్తు కేటాయించడంలో యిబ్బందులున్నాయని ఎన్నికల కమిషన్ అభిప్రాయపడుతున్నందున ఇండిపెండెంటు గుర్తులలో ఏదో ఒక దానిని లేదా విలీనమైన నాలుగు పార్టీలకు చెందిన దానిలో ఒక దాని గుర్తును ఎన్నికల చిహ్నంగా స్వీకరించాలని జనసంఘ్ కేంద్ర కార్యవర్గం అభిప్రాయపడింది.

జనసంఘ్ కేంద్ర కార్యవర్గ రెండు రోజుల సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది, మొదటిరోజు సమావేశానంతరం సమావేశంఅభిప్రాయాలను పార్టీఅధ్యక్షులు శ్రీ ఎల్ కె అద్వాని పత్రికలవారికి తెలిపారు.

డిసెంబర్‌లో జరిగిన పదవ జాతీయ సమావేశం అభిప్రాయ పరిందని తమ పార్టీ కార్యవర్గానికి చెందిన కొందరూ అధికారు బేరర్లు కొందరూ యింకా డిటెన్షన్‌లో వున్నారని ఆయన అన్నారు

ప్రతిపక్షానికున్న అడ్డంకులను దృష్టిలో పెట్టుకొని కూడా ఎన్నికల్లో పాల్గొనాలని సమావేశం అభిప్రాయ పడిందన్నారు.

జనతాపార్టీలోని యితరులు అభిప్రాయాలను శ్రీ ఎ. వి. వాజ్‌పాయ్ సమావేశానికి నివేదించారు

కేరళలో కానున సభకు ఎన్నికలు జరిగినచో తమిళనాడు, జమ్మూ, కాశ్మీర్ లాంటి యితర చోట్ల కూడా శాసనసభ ఎన్నికలు జరుగాలన శ్రీ అద్వాని పత్రికల వారికి చెప్పారు

ట్యూటికోరిన్‌లో మాజీ కమ్యూనిస్టు ఎం.పి. మురుగానందం అరెస్టు

నిషేధాజ్ఞల జారీ

ట్యూటికోరిన్ జనవరి 22

పోలీసు అధికారికి నిందన తెలిపేందుకు ప్రదర్శన జరిపిన సందర్భంగా నిన్న ఇక్కడ మాజీ కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్ ఎ. మురుగానందంతో సహా నలుగురు కమ్యూనిస్టు కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేసి కేసులు పెట్టారు

నేటి నుండి 14 రోజుల వరకూ బహిరంగ స్థలాల్లో సభలూ ప్రదర్శనలను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తమిళనాడు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సమావేశం జనవరి 27 వ తేదీ నుండి మూడు రోజుల పాటు ఇక్కడి జరగనున్నది.

విన్న శ్రీ మురుగానందం నాయకత్వాన 0 మంది కమ్యూనిస్టు సభ్యులు అసిస్టెంట్ పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయానికి వచ్చి అయనకు వ్యతిరేకంగా నినాదాలిచ్చి, వరండాలో ప్రవేశించి, అక్రమంగా ప్రవర్తించారని పోలీసులు చెప్పారు ప్రదర్శనకు కారణం వారు తెలపలేదు అక్రమ చొరబాటు దొమ్మీ, ప్రభుత్వోద్యోగి, విధుల నిర్వహణకు అంతరాయం కలిగించినట్లు వారిపై పోలీసులు అభియోగం మోపి అరెస్టయినవారిని తర్వాత బెయిల్‌పై విడుదల చేశారు.

ఓమ్ మెహతాతో రామ్మూర్తి భేటీ

మద్రాసు, జనవరి 22

హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓమ్ మెహతాతో మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ పి. రామ్మూర్తి నేడు ఇక్కడి కలుసుకున్నారు.

ఎరువులతో మంగుళూరు రేవుకు

కర్నాటక మొదటి నౌక

బెంగుళూరు, జనవరి 22

కర్నాటక మొదటి నౌక "మర్వెంటర్ వెనెల్ కర్నాటక" 40 000 టన్నుల ఎరువులతో దుషనియా నుండి జనవరి 28 న మంగళూరు రేవుకు చేరుకుంటుందని నేడు యిక్కడి అధికార వర్గాలు తెలిపాయి.

ఈ నౌక బరువు 23,017 టన్నులు. రాష్ట్ర షిప్పింగ్ కార్పొరేషన్ త్వరలోనే 19,000టన్నుల బరువుగల "కృష్ణరాజ"ను కొంటుందని ఇది జపాన్‌లో తయారై గ్రీస్ కంపెనీ చేతిలో వుందని, దీని ఖరీదు 56.2 లక్షల డాలర్లని తెలిపింది.

రవీంద్రభారతిలో "పద్మావతీ శ్రీనివాసం"

హైదరాబాద్, జనవరి 22

కూచిపూడి నృత్యరీతిలో "పద్మావతీ శ్రీనివాసం"ను గత రాత్రి ఇక్కడ మొట్టమొదటి సారిగా రవీంద్రభారతిలో ప్రదర్శించారు.

కూచిపూడి ఆర్ట్ అకాడమీ వారి నృత్యరూపకానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ముఖ్య అతిథిగావచ్చారు. తిరుమలేశ్వరుడి వివాహాన్ని చూపే ఈ ప్రదర్శనను తిరుమల దేవస్థానం, శ్రీ అన్నమాచార్య వంశస్థులు (హైదరాబాదు) నిర్వహించారు.

ధారీ పెట్టింగులు, రంగురంగుల దుస్తులు, కళాకారుల మధ్య సమన్వయం ప్రేక్షకులను ముగ్ధుల్ని చేశాయి. కూచిపూడి ఆర్టు అకాడమీ వ్యవస్థాపకుడు వెంపటి చినసత్యం కొరియోగ్రఫీ ప్రదర్శనను చేసింది.

తిరుమల దేవస్థానం ట్రస్టీ బోర్డు చైర్మన్ శ్రీ సి. అన్నారావు సభికులకు స్వాగతం పలికారు.

బెంగుళూరు, జనవరి 22

ప్రభుత్వ రంగంలోని విశ్వేశ్వరయ్య ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ, భద్రావతికి చెందిన గూడ్స్ అండ్ కమ్యూనికేషన్స్ మధ్య నేటి మధ్యాహ్నం పట్టాలు తప్పడంవల్ల నలుగురు మరణించారు పట్టు తెలియవచ్చింది.

గురువారంనాడు విజయవాడలో శాంతి సంప్రదింపుల సంఘం ఆధ్వర్యాన జరిగిన దక్షిణాధ్రికా విముక్తి పోరాట సంప్రదింపుల సభలో ప్రసంగిస్తున్న నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి శ్రీ మూగాములా వేదికపై వరుసగా [కుడినుండి] వెనిగళ్ళ వెంకటేశ్వరరావు, వావిలాల గోపాలకృష్ణయ్య, దిమ్మాలపాటి రామారావు.

నూతన విద్యా పద్ధతిపై సిఫార్సుల సమర్పణ

మద్రాసు, జనవరి 22

10 ప్లస్ 2 ప్లస్ 3 విద్యావిధానపై ప్రభుత్వం నిర్ణయం మేరకు ఏర్పరిచిన హయ్యర్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు అధ్యయనం, విద్యాకాలం పరీక్ష పద్ధతులపై సిఫార్సులు సమర్పించింది.

"ప్లస్ 2 దశ" పూర్తి అదివత్వం వహించేందుకు బోర్డు ఏర్పరచబడిందని పాఠశాలవిద్యా డైరెక్టర్ డా॥హెచ్ ఎస్ ఎస్. లారెన్స్ నేడొక ఎత్రికా ప్రకటనలో చెప్పారు.

డిసెంబర్ 31 నుండి జనవరి 20 వరకు జరిపిన సమావేశంలో బోర్డు తన సిఫార్సులను తుదిరూపమిచ్చింది.

బోర్డు సిఫార్సు చేసిన కోర్సులో మూడు దశలున్నాయి మొదటిది తమిళం లేదా మాతృభాష లేదా ఇంగ్లీషుకాక ఏదైనా సాంప్రదాయిక, విదేశీభాష. ఈ భాగంలో 13 భాషలు సూచించబడ్డాయి.

రెండవ భాగం ఇంగ్లీషు. ఈ రెండు భాగాలూ నిర్బంధంగా వచనవారి

మూడవ భాగంలో రెండు గ్రూపులుంటాయి. గ్రూప్ "ఎ" లో సైన్సు, హ్యూమానిటీస్, సైన్ అర్ట్సు, అడ్వాన్స్‌డ్ లాంగ్వేజెస్ కింద 19 సబ్జెక్టులుంటాయి అభ్యర్థులు గ్రూప్ "ఎ" నుండి నాలుగు సబ్జెక్టులు ఎంచుకోవాలి.

గ్రూప్ "బి" కింద ఉన్న సబ్జెక్టులను ఒకేషనల్ కోర్సులు, టాపు ప్రత్యేక కమిటీ వీటిని రూపొందిస్తుంది.

రు. 249 కోటితో కర్నాటక బడ్జెట్

బెంగుళూరు జనవరి 22

కర్నాటక రాష్ట్ర 1977-78 వార్షిక బడ్జెట్ రు 249 కోట్లతో రూపొందించినట్లు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్సు తెలిపారు

ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొని ఢిల్లీ నుండి తిరిగి వచ్చిన అనంతరం ఈ బడ్జెట్‌లో రు. 19 కోట్లు కావేరీ లోయ ప్రాజెక్టులు కేటాయించినట్లు తెలిపారు.

25 అంశాల కార్యక్రమం విజయవంతంగా అమలు జరిపారని ముఖ్యమంత్రుల సమావేశంలో నొక్కి చెప్పబడిందని శ్రీ ఉర్సు అన్నారు.

కేరళలో కాల్వ తవ్వకానికి జర్నలిస్టుల శ్రమదానం

క్విలన్, జనవరి 22

క్విలన్‌జిల్లా మనక్కలలో కల్లాడ ఇరిగేషన్ ప్రాజెక్టు వద్ద కాల్వ తవ్వకానికి కేరళలోని అన్ని ప్రాంతాల జర్నలిస్టులు శ్రమదానం చేయనున్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల క్విలన్‌శాఖ ప్రతిపాదించిన శ్రమదానం జనవరి 28 న జరుగుతుంది. 29 న ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజన్ నాయకత్వంలో 500 మంది పోలీసులు శ్రమదానం చేస్తారు.

గత కొద్ది వారాలుగా వివిధ రాజకీయ పార్టీల సాంఘిక సేవా సంస్థల కార్యకర్తలు చేస్తున్న శ్రమదానాన్ని కేంద్ర న్యాయశాఖ స్టేట్ మంత్రి డాక్టర్ సయిద్ అహ్మద్ నేడు వందర్శించారు.

శుక్రతో పత్రికల యజమానుల చర్చలు

న్యూఢిల్లి, జనవరి 22

ప్రెస్ కౌన్సిల్ ఉపసంహరణ అనంతర తర్వాత రానున్న ఎన్నికలపై చర్చకు కేంద్ర సమాచారమంత్రి శ్రీ వి సి. శుక్లాను ఇండియన్ అండ్ ఈస్ట్రిన్ న్యూస్ పేపర్ సొసైటీ కార్యవర్గ సభ్యులు వచ్చే మంగళవారం కలుసుకుంటారని సొసైటీ ప్రకటన తెలిపింది.

అగ్నిప్రమాదంలో గాయపడ్డ యువతి మృతి

విజయవాడ, జనవరి 22

మొన్నరింగురోడ్డు వెంటర్ గోల్డ్‌స్పాట్ కంపెనీ ఎదురుగా జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడ్డ శ్రీమతి పైడిముక్కల దుర్గ నిన్న ప్రభుత్వ ఆస్పత్రిలో మరణించింది. ఆమె వయస్సు 20 సంవత్సరాలు.

ఉత్తర చైనాలో ఇంకా కల్లోలం

పెకింగ్ జనవరి 22

గత ఏడాది సాయుధ సంఘర్షణలు జరిగిన ఉత్తర చైనా నగరం పావోటింగ్‌లో కల్లోలం ఇంకా అంతం కాలేదని సిన్హువా వైర్ సేవ పేర్కొంది.

పోరాటంలో చిక్కుకునేందుకు నిరాకరించి ఉత్పత్తి కొనసాగించిన పావోటింగ్ కెమికల్ ఫైబర్ మిల్లు కార్మికులను ఆ పత్రిక మొదటి పేజీ వ్యాఖ్యానంలో అభినందించింది. అక్కడి ఐక్యతా సాధనకు ఎంతోకాలం పట్టబోదని తెలిపింది.

హువా, టాకిరీ భేటీ

పెకింగ్. జనవరి 22

జపాన్ వరిపక్ష కొమిటో పార్టీ నాయకుడు యోషికట్సూటానాకీ నేడిక్కడ చైర్మన్ హువాతో పెంగ్‌తో 60 నిమిషాలు చర్చించారు.

కైరోలో కర్ఫ్యూ ఎత్తివేత

మృతుల సంఖ్య 79

కైరో, జనవరి 22

కైరోలో అధిక ధరల వ్యతిరేక ప్రదర్శనలను అణచివేయడానికి విధించిన రాత్రి కర్ఫ్యూ నేడు ఎత్తివేశారు విరసన ప్రదర్శనల్లో 79 మంది ప్రాణాలు కోల్పోయారని అంచనా.

రాజధానిలో 48 గంటలపాటు 6 అక్షరాంశాల్లో జరిగిన వైన్యం పాక్షాటూ వద్ద టాంకులను ఉపసంహరించారు.

ప్రదర్శనల సందర్భంగా 700 మంది గాయపడ్డారు. 1100 మంది కైరోలో, 294 మందిని అలెగ్జాండ్రియాలో అరెస్టు చేశారు. గత పాతికేళ్ళ దేశచరిత్రలో ఇంతటి తీవ్రమైన పరిణామాలేవీ జరగలేదు. ధరల పెంపు వెంటనే నిలిపివేయ జరిగింది.

పర్యటన సందర్భంగా కొట్టాయి డాలర్ల దక్షిణం జరిగిందని 100 బస్సులు, 20 కార్లు దగ్ధమయ్యాయని కొందరు తెలిపారు.

బరువు ప్రాతిపదికపై సిమెంటు విక్రయం

బెంగుళూరు, జనవరి 22

సిమెంటు చిల్లరగా అమ్మే సమయంలో బరువును తూచి అనంతరం ధర నిర్ణయించాలని, తూనికల కొలతల కంట్రోలర్ శివ అభిప్రాయపడ్డారు. సిమెంటు సంచులు తక్కువగా బరువు వున్నాయనే విషయంపై వస్తున్న ఆరోపణల దృష్ట్యా ఈ సిఫారసు చేయడం జరిగింది.

నాలుగు రోజులపాటు జరిగిన ఈ సదస్సు నేడు ముగిసింది తమిళ కార్యాలయాల్లో వుపయోగించే తూనికలపై పరిశీలన జరపాలని కూడా సదస్సు సిఫారసు చేసింది. పరిపాలనా పరంగాగాని చిక్కులు మూలంగా ప్రస్తుతం అన్ని రాష్ట్రాల్లోకూడా పరిశీలన జరగలేదు.

దేశంలో 80 వ రేడియో కేంద్రం

మధ్యప్రదేశ్‌లో ప్రారంభం

జగదల్‌పూర్. జనవరి 22

దేశంలో 80వది, మధ్యప్రదేశ్‌లో ఎనిమిదవది అయిన రేడియో కేంద్రాన్ని నేడురాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి. శుక్లా ప్రారంభించారు.

ప్రారంభోత్సవ సభకు శ్రీ సంజయ్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగ్‌శాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా అధ్యక్షత వహించారు.

కేరళలో 60 మంది విడుదలకు ఉత్తర్వు

తిరువనంతపురం, జనవరి 22

మీసా క్రింద నిర్బంధించబడిన 80మంది పై డిటెన్షన్ ఉత్తర్వులను కేరళ ప్రభుత్వం ఉపసంహరించిందని నేడిక్కడ ప్రకటించారు.

విడుదల అయిన వారిలో నలుగురు కాసన సభ్యులు శ్రీయుతులు గోపీనాథన్. సి.టి.సి వాలియర్, తలపాడి ఉన్నెన్, పయ్యాడే ఉన్నారు. అవకతవకలు జరగలేదు.

కేరళ కాంగ్రెస్‌లో తిరిగి ఐక్యత

న్యూఢిల్లీ, జనవరి 22

కేరళ కాంగ్రెస్‌లో రెండు వర్గాలమధ్య ఐక్యత సాధించబడింది.

"ఇకముందే ఒకటే కేరళ కాంగ్రెస్ ఉంటుంది" అని ఒక వర్గం నాయకుడు ఆర్థికమంత్రి అయిన శ్రీ కె ఎమ్. మణి నేడిక్కడ పత్రికల వారికి చెప్పారు.

ఇటీవల కె ఎమ్. జార్జి మృతివల్ల రాష్ట్ర మంత్రి వర్గంలో ఏర్పడిన ఖాళీని పునరేకీకృతమైన కేరళ కాంగ్రెసు నుండి ఒక మంత్రి భర్తీ చేయగలరన్నారు

ఉపయం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి కె. బారువాను శ్రీ మణి కలుసుకుని పునరేకీకరణపై చర్చించారు. మరోవర్గంకూడా శ్రీ బారువాను కలుసుకున్నది.

1975లో ఐక్య సంఘటన ప్రభుత్వంలో కేరళ కాంగ్రెస్ చేరిన తర్వాత కె. యం. మణి వర్గం కె.యమ్.జార్జి వర్గంగా చీలిపోయింది. రవాణా మంత్రి కె యమ్ జార్జి ఇటీవల మరణించిన తర్వాత ఆయనవర్గం మళ్ళీ రెండుగా చీలింది. కనీర వర్గాలను తిరిగి కలిపేందుకు కాంగ్రెసు అధిష్టానవర్గం కృషి చేసింది

తమిళనాడులో 130 మంది డిటెన్యూల విడుదల

మద్రాసు, జనవరి 22

దాదాపు 130 మంది డిటెన్యూలు విడుదలకు తమిళనాడు ప్రభుత్వం ఆదేశ మిచ్చింది.

తూ.గో. జిల్లాలో 37 వేల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

కాకినాడ, జనవరి 22

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తూర్పు గోదావరిజిల్లాలో 38,739 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించారు.

రంపచోడవరం, రాజమండ్రి, రౌతులపూడిలలో విద్యుత్ సబ్‌స్టేషన్లు ప్రారంభించబడినాయి.

ఇటీవల ఇక్కడ జరిగిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం సంతృప్తికరంగా పైపథకాలు పెల్లడిగాయి.

ఇప్పటికి జిల్లాలో 717 హరిజనవాడలకు విద్యుదీకరణ సౌకర్యం కలిగించినట్లు సమీక్ష సమావేశంలో వెల్లడైంది సెంట్రల్ డెబ్బాలో 170 ఎకరాలలో నాయిమట్ల పెంచారు. ఎదురుపుల కొనుగోలుకు జిల్లాలో రు. 24 లక్షలు రైతులకు సంపత్తి చేశారు.

బర్మా కాందిశీకులకు ఇళ్ళ నిర్మాణం

విశాఖపట్నం, జనవరి 22

విశాఖపట్టణం జిల్లాలోని బర్మా కాందిశీకుటుంబాలకు ఇళ్ళ స్థలాలు కేటాయించి ఇళ్ళ నిర్మాణానికి రుణాలు మంజూరు చేయాలని కాందిశీకుల పునరావాస కమిషనరను కాందిశీకుల సంఘం అధ్యక్షులు శ్రీ అర్జునరావు కోరారు.

జిల్లాలో మొత్తం 8 వేల బర్మా కాందిశీకుటుంబాలున్నాయని వారి జనాభా మొత్తం 60 వేలని, ప్రస్తుతం వారు చుట్టూరాల మీద, గుమ్మాల ప్రక్కన నివసిస్తున్నారని ఆయన తెలిపారు,

మాంటిస్సోరి పాఠశాల సాంస్కృతిక సంఘ సమావేశం

విజయవాడ, జనవరి 22

మాంటిస్సోరి మహిళా కళాశాల విద్యార్థిని సాంస్కృతిక సంఘం (1976-77 జి సంబంధించి కార్యకలాపాలు ముగింపు సందర్భంగా కళాశాల కమిటి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది.

ఉన్నత విద్య డిప్యూటీ డైరెక్టర్ శ్రీ బి. వి. చలపతిరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కళాశాల పాలకవర్గ సభ్యులు శ్రీ వి. వి. కృష్ణారావు ముఖ్య అతిథిని పరిచయం చేశారు. ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కోటేశ్వరమ్మ ప్రాస్తావికం పలికారు. సాంస్కృతిక సంఘ అధ్యక్షురాలు కుమారి శీలారంజని స్వాగతోపన్యాసం సమర్పించారు.

కుమారి భాగ్యలక్ష్మి సాంస్కృతిక సంఘ నివేదికను సమర్పించారు.

కళలు సంస్కృతిని ప్రతిబింబించాలని శ్రీ చలపతిరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నృత్య ప్రదర్శన లివ్వబడ్డాయి.

కుమారి శాంతిశ్రీ వందన సమర్పణ చేశారు.

క్రీడావని

దక్షిణ మండలంచే 228/7 పరుగులు

హైదరాబాద్, జనవరి 22

ఎం. సి. సి. దక్షిణ మండలం మధ్య నేడిక్కడ ప్రారంభమైన మూడు రోజుల క్రికెట్ పోటీలో దక్షిణ మండలం జట్టు టాస్ గెలుచుకొని బ్యాటింగ్ ఎంచుకొని ఆట ముగిసే సమయానికి 7 వికెట్ల నష్టానికి 228 పరుగులు చేసింది.

శివరామకృష్ణన్ 47 పరుగులతో రన్ అవుట్ కాగా, గణేష్ పోయిన చేయకుండానే అవుటైనారు. శయ్యనకాష్ 6 పరుగులు. విశ్వనాథ్ 49. పటేల్ 30, అనిల్ జలి 63, నరసింహారావు 22 పరుగులతో అవుటయినారు. ఆట ముగిసే సమయానికి స్కిప్పర్ వెంకటాపతిరాజు 6 పరుగులతో, జ్యోతిప్రసాద్ పోయిన లేకుండా ఆటలో వున్నారు.

వీరర్ 2, నిరిత 2, కోర్ 1, మిల్లర్ 1 వికెట్ చొప్పున తీసుకున్నారు.

డబుల్స్‌లో అమృతరాజ్ సోదరుల ఓటమి

పెద్ద, జనవరి 22

ఇక్కడ జరుగుతున్న తూర్పు మండలం దేవిస్‌కప్ సెమీఫైనల్స్ డబుల్సుపోటీలో ఆస్ట్రేలియా జట్టుగాళ్ళు జాన్ అలెగ్జాండర్, పీటర్ డెంటన్ భారత జట్టుగాళ్ళు అమృతరాజ్ సోదరులను 6 3 6-2 6 3 స్కోరుతో ఓడ

కాంగ్రెస్ టికెట్ కొరకు పలువురు ప్రముఖుల ప్రయత్నాలు : రాష్ట్ర రాజధానిలో ఎన్నికల హడావిడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జనవరి 22

ప్రదేశ్ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ సమావేశానికి యింకా రెండు రోజులు మాత్రమే వ్యవధి వుండటంతో కాంగ్రెస్ అభ్యర్థిత్వాన్ని పొందగోరే పలువురు నాయకులు, వారి మద్దతుదార్లు, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకూ నగరానికి విన్న వచ్చిన కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికు కలుసుకోడానికి రావడంతో రాష్ట్ర సచివాలయం, రాజభవన్ రద్దీగా కనిపిస్తోంది.

ప్రస్తుత పార్లమెంటు సభ్యులు పలువురు ముఖ్యమంత్రి సచివాలయంలో కేంద్రమంత్రి విడిది చేసిన రాజభవన్‌లో కనిపించారు.

నిండికేట్ నాయకులు శ్రీ సంజీవరెడ్డి, ఆయనతోపాటు శ్రీగౌతులచ్చన్నరాష్ట్రంలో ఎన్నికల ఎత్తుగడలను రూపొందించుకోవడానికి జనతా పార్టీ "సుప్రీం కమాండ్"తో సంప్రదింపులకై ఢిల్లీ బయలు దేరారు. ఒకటి రెండు రోజులలో తిరిగి వచ్చిన తరువాత తమ అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని ఢిల్లీ వెళ్ళబోయేముందు శ్రీ లచ్చన్న ప్రకటించాడు.

ఈ సారి రాష్ట్ర నుండి పార్లమెంటుకు పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థుల్లో మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పేర్లుకూడా ప్రముఖంగా వినవస్తున్నాయి.

రాజ్యసభ ఉపాధ్యక్షులు శ్రీ గౌరి మురహరి కూడా రాష్ట్రం నుండే పోటీ చేయమన్నట్లు కాంగ్రెస్ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఈ రోజు ఉదయం సచివాలయంలో ముఖ్యమంత్రిని ఆచార్య రంగా కలుసుకున్నారు. మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు కూడా ఆయన వెంట వున్నారు.

శ్రీ రంగా ముఖ్యమంత్రితో చేటీ కావడానికి కాంగ్రెస్ వర్గాలు ప్రాధాన్యత కల్పిస్తున్నాయి. గుంటూరు లేదా కృష్ణా జిల్లాల నుండి పార్లమెంటు అభ్యర్థిగా నిర్ణయించడానికి ప్రయత్నాలు సాగుతున్నట్లు పిల్లిడింపబడు.

గత ఎన్నికల్లో తెలంగాణా ప్రజాసమితి పేరుతో పోటీచేసి గెలుపొంది కాంగ్రెస్‌లో చేరిన నలుగురు పార్లమెంటు సభ్యులు అత్యధికులు ఈసారి కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేసే అవకాశాలు లభించకపోవచ్చని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో కొంత మంది రాష్ట్ర క్యాబినెట్ మంత్రులుకూడా పోటీచేసే అవకాశాలున్నట్లు తెలుస్తుంది.

గత ఎన్నికల్లో విశాఖపట్నం నియోజక వర్గం నుండి ఇండిపెండెంట్‌గా గెలుపొందిన శ్రీ పి.వి.జి. రాజు ఈసారి బ్యాలినియో జకవర్గం నుండి పోటీ చేయబోతున్నట్లు మంత్రి శ్రీ పొగిమూర్యనారాయణరాజు తెలిపారు. విశాఖపట్నం నుండి రాష్ట్ర మంత్రి శ్రీ దాట్ల శ్రీరామమూర్తి అభ్యర్థిగా వుండొచ్చని వెల్లడిస్తున్నారు.

గత ఎన్నికలలో హైదరాబాదు నుండి గెలుపొందిన పార్లమెంటు సభ్యులు శ్రీ టి. ఎస్. మెల్కోటెకు వృద్ధాప్య కారణాల వల్లనూ, ఖమ్మం నుండి గెలుపొందిన శ్రీమతి లక్ష్మీకాంతమ్మ కాంగ్రెస్ నుండి బహిష్కరింపబడినందువలనూ కాంగ్రెసుటికెట్ లభించే ప్రశక్తి లేదని తెలుస్తున్నాడు.

అలాగే శ్రీ ఎం. టి. రాజు డాక్టర్ బి. ఎల్. రావు పేర్లు వెల్లడిస్తున్నారు.

ప్రతి రాష్ట్రంలో యూత్ కాంగ్రెసుకు ఒక స్థానం

యువజన కాంగ్రెస్‌కు సంబంధించిఅన్ని రాష్ట్రాలలో యువజన కాంగ్రెస్ రాష్ట్రాధ్యక్షులు పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేయాలని కేంద్ర సంఘం నూతనంగా జారీ చేసినట్లు ఇక్కడి యువజన కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

ఈసారి ఎన్నికల్లో యువజనకాంగ్రెసుకు ఒక్కొక్క రాష్ట్రం నుండి కనీసం ఒక్క సీటయినా కేటాయిస్తారని చెప్తున్నారు.

రేపు సాయంత్రం వరకూ రాజధానిలోనే ఉంటానని సాయంత్రం రాజ్‌భవన్‌లో మంత్రులకూ కేంద్ర హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

పౌర విమానయాన మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఏ. ఏ. సి. సమావేశానికై 24వతేదీ నగరానికి వస్తున్నారు.

బ్రహ్మానందరెడ్డి రాకకు అందునా ముందు నిర్ణయించుకున్న కార్యక్రమాలు రద్దు చేసుకుని నగరంలో గడిపేందుకు నిశ్చయించుకోవడానికి రాజకీయ వర్గాలు ప్రాముఖ్యత నిస్తున్నాయి.

ఎన్నికల చిహ్నంపై వివాదం

మేఘాలయ, కాంగ్రెస్, ఎ.పి.హెచ్.ఎల్.సి.ల మధ్య

షిల్లాంగ్, జనవరి 22

మేఘాలయలో పునర్వ్యవస్థీకరింపబడిన కాంగ్రెస్, ఎ.పి.హెచ్.ఎల్.సి. (అఖిలపార్టీ హిల్ లీడర్స్ కాన్ఫరెన్సులు పార్టీ ఎన్నికల చిహ్నం సమస్యను పరిష్కరించుకొనే నిమిత్తం ఈనెల 9న ఎన్నికలకమిషన్ ముందు హాజరు గానున్నాయి.

రాష్ట్ర పార్టీగా ఎ.పి.హెచ్ యల్.సి.కి ఇంతకుముందు కేటాయించిన చిహ్నమే తమదని ఎ.పి.హెచ్ యల్ సి లో యిప్పటికీ వున్నవారు వాదిస్తున్నారు. మరోవైపు, ఎ.పి.హెచ్.యల్ సి. అధ్యక్షుడొకవున్న వుడు జరిగిన ప్రత్యేక సమావేశం ఆమోదించిన తీర్మానాన్ని అనుసరించి ఎ.పి.హెచ్. యల్.సి. రద్దయిందని, అందువల్ల దాని అస్తిత్వం యింకెంత మాత్రం వుండదని కాంగ్రెస్ లో విలీనమయినవారు వాదిస్తున్నారు.

గత శీతాకాల రాష్ట్రశాసనసభా సమావేశాలలో, ఎ.పి.హెచ్ యల్.సి. గ్రూపు, సభలో ప్రతిపక్ష పార్టీగా తమను గుర్తించాలని వత్తిడిచేయడం జరిగింది. ఎ.పి.హెచ్. యల్ సి. యిప్పటికే రద్దు చేయబడిందన్న కారణంపై ప్రభుత్వపక్షం ఆ వాదనను తిరస్కరించింది. స్పీకర్ ఈ సమస్యను వచ్చే అసెంబ్లీ సమావేశం వరకు వాయిదా వేయడం జరిగింది.

మేఘాలయలో కాంగ్రెసు అధికారంలోకి వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రజలు యింకా అటువైపు మొగ్గలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకత్వం 20 అంశాల కార్యక్రమాన్ని అమలు చేయడానికి తక్షణ చర్యలు తీసుకునేట్లయితే అది ప్రజా విశ్వాసాన్ని చూరగొనే అవకాశముంది

ఇది యిలా వుండగా. అడ్‌హాక్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షుడుగా నియమించబడిన ముఖ్యమంత్రి శ్రీ సంగ్మా ఎ. పి. హెచ్. యల్. సి. కాంగ్రెస్‌లో విలీనం కావడానికి దారి తీసిన పరిస్థితులను ప్రజలకు వివరించడం ప్రారంభించారు.

అదే సమయంలో కాంగ్రెస్‌లో విలీనం కాని ఎ.పి.హెచ్.యల్.సి. విభాగం ప్రజలపై తమ పట్టును నిలబెట్టుకొనేందుకు తీవ్రంగా కృషి చేస్తుంది. విలీనమైన అనంతరం ఎ.పి.హెచ్.యల్.సి. పలుకుబడి గారో కొండలలో కొంత బలహీనపడినట్లు విశ్వసిస్తున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పలుకుబడి కాశీకొండలలో బలహీనంగావుంది. [పి యస్.యస్]

వంతెనకు ప్రధానిచే ప్రారంభోత్సవం

కాన్పూర్, జనవరి 22

రు. 7.68 కోటితో గంగానదిపై కాన్పూర్ వద్ద నిర్మించిన వంతెనకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ప్రారంభోత్సవం చేశారు.

దీని పొడవు 7.2 50 మీటర్లు దీని నిర్మాణానికి రెండున్నర వంతత్సరాలు పట్టింది. ఇది నిర్ణీత సమయంకన్నా ఆరు నెలలు ముందే పూర్తి అయింది

కేరళ అగ్నిప్రమాదాల్లో 6 గురి మృతి

కొచ్చిన్, జనవరి 22

కేరళలోని రెండు గ్రామాలలో గత రాత్రి రెండు బాణాసంచా తయారీ పాకలు అగ్నిప్రమాదానికి గురైన ఫలితంగా నలుగురు యువకులుసహా ఆరుగురు వ్యక్తులు మరణించారని నేడిక్కడకు అందిన అధికార వార్తలు తెలియచేస్తున్నాయి.

ఈ ఆరుగురిలో ఎర్నాకులం జిల్లాలో పారురు వద్ద ఒక గ్రామంలో జరిగిన ప్రమాదంలో 5 గురు మరణించారు

న్యాయ పంచాయతీల ప్రాధాన్యత

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, జనవరి 22

రాష్ట్రంలో న్యాయపంచాయతీలు ఏర్పాటు చేయడంవలన గ్రామాలలో తగవులు తగ్గి, వివాదాలు త్వరితంగా పరిష్కరించబడి, సత్రమంగాను, సత్వరంగాను, నిష్పక్షపాతంగాను న్యాయం చేకూరగలదనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెలిబుచ్చారు.

"ఆంధ్రప్రదేశ్‌లో న్యాయపంచాయతీలు" అనే అంశంపై రెండు గంటలపాటు ఆంధ్రా యూనివర్సిటీ ఏర్పాటుచేసిన సదస్సును సంబోధించేటంలో ఆయన పై విధంగా పేర్కొన్నారు.

రాష్ట్రంలో న్యాయ పంచాయతీల ఏర్పాటు విషయంలో ఈ సదస్సు రాష్ట్రప్రభుత్వానికి విలువైన సూచనలు, మార్గదర్శక సూత్రాలు అందచేయగలదని తాను విశ్వసిస్తున్నట్లు తెలియచేశారు.

రాష్ట్రస్థాయి బాలల మహాసభకు వేయిమంది ప్రతినిధులు

విద్యామంత్రి శ్రీ మండలి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జనవరి 22

ఫిబ్రవరి 10 నుండి 14 వరకు హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ ఆధ్వర్యాన నిర్వహించే రాష్ట్రస్థాయి బాల మహాసభలో దాదాపు వేయి మంది ప్రతినిధులు పాల్గొంటారని విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు చెప్పారు.

నేడిక్కడ జరిగిన వార్తా గోష్ఠిలో ఆయన ఈ విషయం చెప్పారు

మహాసభ నిర్వహణకు 12 ఉపసంఘాలతో ఆహ్వానసంఘం ఏర్పడింది. కేశవ మెమోరియల్ విద్యాసంస్థ ఆవరణలో మహాసభలు జరుగుతాయి.

గత సంవత్సరంలో అన్ని జిల్లాలలోను మూడు దశోపాయాలలో బాలలకు జరిగిన సాంస్కృతిక పోటీలలో ప్రథమ బహుమతులు పొందిన 520 మంది బాలబాలికలు ఈ మహాసభకు హాజరవుతున్నారు. ఇక్కడి రాష్ట్రస్థాయి పోటీలలో జరిపి విజేతలకు బహుమతులు ఇస్తారు.

సంగీతంలో 50 మంది, నృత్యం 37 మంది 32 బృందాలలో 320 మంది నటీనటులు వ్యాసరచనలో 51 మంది వర్ణచిత్రణకు 48 మంది. గేయ రచన 23 మంది, వక్తృత్వంలో 50 మంది జిల్లాస్థాయిలో బహుమతులు పొందారు. వారంతా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

ఈ ఉత్సవాల్లో పాల్గొనడానికి వస్తున్న బాల, బాలికలకు రైలు, బస్సు, ప్రయాణాలకు సగం కన్సెషన్ యిస్తారు. మిగతా ఖర్చుమొత్తాన్ని ఆయా పాఠశాలల ప్రత్యేక నిధులనుండి మంజూరు చేయాల్సిందిగా జిల్లా లన్నింటికి ఉత్తర్వులుపంపబడినట్లు మంత్రి శ్రీ కృష్ణారావు చెప్పారు.

హైదరాబాద్‌లో ప్రతినిధు లందరికీ యిక్కడ ఏర్పడిన ఆతిథ్యసంఘం ఉచితంగా వసతి, భోజన వదుపాయాలు కల్గిస్తుంది.

మహాసభలో అంతర్జాతీయ బాలలకు అసక్తి కలిగించేచిత్ర విచిత్ర వస్తు ప్రదర్శన, చికలాంగులు వేసిన చిత్రాలు, బాలల పుస్తకాలు, చేతివనులవిభాగం కూడా ప్రదర్శనలో వుంటాయి మహాసభలో శ్రీఉర్వల సత్యనారాయణాచార్య ఆధ్వర్యాన సదస్సులు నిర్వహిస్తారు శ్రీ తిరుమల రామచంద్ర అధ్వర్యాన ప్రత్యేకసంచిక వెలువడుతుంది.

పోటీ లేకుండా 6 స్థానాలు

ఇస్లామాబాద్ జనవరి

ఏప్రిల్ 7న పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీకు జరుగబోయే ఎన్నికల్లో సభ్యుల్లో పోటీ లేకుండా 14 సీట్లు అయిందా జాతీయ అసెంబ్లీకి మొత్తం 217 సభ్యులను ఎన్నుకోవాల్సివుంది

దేశమంతటా ఎన్నికలఅధికారులు నామినేషన్ పత్రాల పరిశీలన జరుగుతోంది పూర్తి అయ్యింది

ఇందులో సింధూ రాష్ట్రంనుండి పోటీ చేస్తున్న 13 మంది సభ్యులున్నారు వీరిలో ఆర్కున్ని నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ప్రధాని భుట్టోకూడా వున్నారు

తెహ్రీక్ స్థానమంత పోటీ చేస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి జాన్ మహమ్మద్ జమాలీతోసహా ముగ్గురు అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నికయారు అక్కడ సాధారణ పరిస్థితులు లేవని ప్రతిపక్ష పార్టీల కూటమి ఎన్నికలను బహిష్కరించడం జరిగింది.

విద్యుత్ వినిమయులపై ఫిర్యాదు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జనవరి 22

బిల్లులు ప్రకారం లో చెల్లించబడేవన్న సాకుతో డొమెస్టిక్ సర్కిల్‌లోని లైన్స్ మన్‌లు ఏకపక్షంగా కరెంటును తీసివేయడాన్నిగట్టిగా నిరసిస్తూ, గోలిపురా హౌసింగ్ బోర్డు క్వార్టర్స్‌లోని విద్యుత్ వినిమయదారులు విద్యుత్‌బోర్డుకు ఫిర్యాదు చేశారు.

కరెంటు బిల్లులు చెల్లించడానికి చివరి తేదీ ఈనెల 14 వ తేదీ కాగా 13, 14 తేదీలు సెలవులని, అందువల్ల మామనటి వరకు చెల్లించడం మామూలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

లైన్స్‌మన్‌లు దర్యాప్తుపని క్వార్టర్లలో నివసిస్తున్న వారంతా సంక్రాంతి అంధ్రకారంలో గడుపు కొనడంవల్లగాక, పెండింగ్‌లో బిల్లులు చెల్లించాల్సి వచ్చినది తెలిపారు.

కాబట్టి పద్ధతిని మార్చుచేయడంవల్ల గత నెలకు సంబంధించిన బిల్లులు సకాలంలో అందజేయలేదని వారు ఫిర్యాదు చేశారు.

ముర్రాజీతో జయప్రకాశ్ చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 22

పాట్నా నుండి నేటి సాయంత్రం యిక్కడికి చేరుకున్న శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వెంటనే సిండికేట్ నాయకులు శ్రీ మురార్జీ దేశాయ్‌ని కలుసుకొని చర్చించారు.

ప్రజల భాషకు ప్రాముఖ్యత

ప్రభుత్వోద్యోగులకు శ్రీ పాండే విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 22

ప్రజలభాషను ప్రభుత్వోద్యోగులు నేర్చుకోవాలని సాధ్యమైనంత అధికారభాష సంఘం సబ్‌కమిటీ కన్వీనర్ శ్రీ సుధాకర పాండే పేర్కొన్నారు.

ఈ సంఘం సబ్ కమిటీ సభ్యులు హైదరాబాద్ వచ్చిన సందర్భంగా వారి గౌరవార్థం దక్షిణ భారత హిందీ ప్రచారసభ (ఆంధ్రశాఖ) ఏర్పాటుచేసిన అభినందన సభలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

వ్యవసాయాన్ని గూర్చి క్రొత్త విషయాలు కనిపెట్టి, వాటిని ఇంగ్లీషు, హిందీల్లో అందించి పేదలకు రైతులకు అందుబాటులో లేకపోతే అవి నిరుపయోగం అవుతాయని ఆయన అన్నారు.

త్రిభాషా సూత్రాన్ని వివరిస్తూ, మాతృభాష మొదటినుండి నేర్చుకోవాలని, హిందీని అరవ తరగతినుండి గాని ఇష్టమైతే అంతకు ముందునుండి గాని ప్రవేశ పెడతారని, ఇంగ్లీషును అరవ తరగతినుండి ఎన్నుకున్నా సరే ప్రవేశ పెట్టవచ్చునని చెప్పారు. హిందీ టైపు రైటింగు, షార్టుహాండు నేర్చడానికి వారశాఖలను నడిపితే వాటికి ప్రోత్సాహం, ద్యాంకులనుండికూడా సహాయం లభిస్తుందని ఆయన చెప్పారు.

'సరళము, సులభకము' అయిన హిందీ ఆవశ్యకత ఎంతైనా వుందని శ్రీ పాండే నొక్కి చెప్పారు.

బీహారుకు చెందిన పార్లమెంటు సభ్యులు శ్రీ జగన్నాథ మిశ్రా, కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ కె. కె. గ్రోవర్ కూడా మాట్లాడారు సభకు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షత వహించారు. మొదట దక్షిణ భారత హిందీ ప్రచార సభ, ఆంధ్ర శాఖ కార్యదర్శి శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి స్వాగతం పలికారు. సభ ఉపాధ్యక్షులు శ్రీ బొకర్సీలాల్ కపాడియా వందన సమర్పణ చేశారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం ముగింపు

హైదరాబాదు, జనవరి 22

గత మూడు రోజులుగా ఇక్కడ జరిగిన ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం నేడు ముగిసింది.

పాలపొడి ఫ్యాక్టరీ డైరెక్టర్లకు సన్మానం

మంగళగిరి జనవరి 22

గుంటూరుజిల్లా సంగం జాగర్లమూడిపేట గల పట్టణంలో పాలపొడి ఫ్యాక్టరీ డైరెక్టర్ల బోర్డు చైర్మన్‌గా నియమింపబడిన శ్రీ యడ్లపాటి వెంకట్రావు ఎం.ఎల్.ఎ.ను సన్మానించటానికి పెదవడ్లపూడి వాసులు ఉత్సాహపడుతూ ఏర్పాటుచేసిన సభకు శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య (తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి) అధ్యక్షత వహించారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ రామకృష్ణయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సహకార సంఘాల ద్వారా ఉమ్మడి జరిగే దోపిడిని అరికట్టటానికి పేద రైతాంగం, వ్యవసాయ కార్మికులు ముందుకు రావాలి. సహకార వ్యవస్థలను పటిష్టం చేయడంలో పార్టీబేధాలు లేకుండా కృషిచేయాలని అన్నారు.

శ్రీ యడ్లపాటి వెంకట్రావు తనకు జరిగిన సన్మానానికి సమాధానం చెబుతూ పేద రైతాంగానికి, వ్యవసాయ కార్మిక వర్గానికి వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరచ కొనటానికి ఈ ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడుతుందని, రోజుకు 12 టన్నుల పాలపొడి 4 టన్నుల వెన్న ఈ ఫ్యాక్టరీ తయారు చేస్తుందని తెలిపారు.

గుంటూరు జిల్లాలో ప్రస్తుతం 60-80 వేల లీటర్ల పాలు మాత్రమే సేకరణ జరుగుచున్నది. ఈ ఫ్యాక్టరీ 1 లక్ష 60 వేల లీటర్ల వినియోగించడానికి అవకాశంవున్నది

కాబట్టి పాడి పరిశ్రమను అభివృద్ధి చర్చి గ్రామసీమల్లో సాధ్యవంతమైన పరిస్థితులు కల్పించి పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగు పర్చటానికి ఏర్పడినదే ఈ ఫ్యాక్టరీని అందరూ తమదిగా భావించాలి అని ఆయన అన్నారు.

సభలో ఇంకా ఈ పాలపొడి ఫ్యాక్టరీ డైరెక్టర్లుగా నియమింపబడిన శ్రీయుతులు అప్పుకు రామరెడ్డి, డాక్టర్ వెంకయ్య, సూర్యదేవర శివరామప్రసాద్, అల్లోజు రత్నకవి తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలియచేశారు.

సభకు ముందు శ్రీ ఛేళ్ళ సుబ్బారావు సన్మానితులకు స్వాగతం చెప్పారు.

(వి. వి.)

జనతా పార్టీకి ఎన్నికల గుర్తు కేటాయింపుకు తిరస్కృతి

న్యూఢిల్లీ, జనవరి 22

కొత్తగా ఏర్పాటు చేసిన జనతా పార్టీకి ఎన్నికల్లో ఒక ఉమ్మడి గుర్తు కేటాయించే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ త్రోసివుచ్చినట్లు తెలుస్తోంది

ఈ విషయమై ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ టి. స్వామినాథన్ తనను కలుసుకున్న శ్రీ హెచ్. ఎం. పటేల్, నికిందర్ భక్తులకు ఈ విషయం తెలిపారు.

జనతా పార్టీ భాగస్వాములు సిండికేట్, జనసంఘ్ సోషలిస్టుపార్టీ, బి. ఎల్. డి లు రద్దు అయితే మినహా ఉమ్మడి గుర్తు కేటాయించు సాధ్యం కాదని ఆయన చెప్పారు.

వాలుగు పార్టీలు లాంఛనంగా విలీనం కాకపోతే యీ పార్టీలకు ప్రస్తుతం కేటాయించిన గుర్తులు కోసపోగుతాయి. కనుక వారికి మరోఉమ్మడి ఎన్నికల గుర్తును కేటాయించడానికి నిబంధనలు అంగీకరించవు.

ఈ పరిస్థితులలో జనతాపార్టీ నాయకత్వం తమ అభ్యర్థులను ఒకే ఉమ్మడి గుర్తుపై నిలబెట్టడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తుంది. గతంలో ఉత్తర ప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో భారతీయ క్రాంతిదళ్ సోషలిస్టుపార్టీ(లోహియా గ్రూప్) ముస్లిం మజ్లిస్‌లు, టి. కె డి. గుర్తుపై పోటీ చేశాయి. యిదే పద్ధతిని జనతా పార్టీ అనుసరించవచ్చు, ఈ పద్ధతిని అనుసరించడమంటే దేశమంతటా ప్రస్తుతం గుర్తించబడిన ఒక పార్టీ గుర్తు మాత్రమే బ్యాలెట్ పత్రంలో వుంటుంది

జనతా పార్టీలోని అన్ని భాగస్వామ్య పార్టీలను ప్రాతిపదికగా యిస్తూ ఏర్పాటు చేయ ప్రతిపాదించిన 9 మంది సభ్యులుగల జనతా పార్టీ అధిష్ఠాన వర్గం ఈ విషయమై ఏ పార్టీ ఎన్నికల గుర్తును ఎంపిక చేసుకోవాలో నిర్ణయిస్తుంది.

తుపాను బాధితులకు రు. 25 వేల వితరణ

రాష్ట్ర లఘు పరిశ్రమల అభివృద్ధి సంస్థచే

హైదరాబాద్, జనవరి 22

ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల అభివృద్ధిసంస్థ అధ్యక్షులు, శాసన సభ్యులు శ్రీ కె. ఎస. సూర్యారావు సంస్థ డైరెక్టర్లు బోర్డు, అధికారులు, సిబ్బంది తుపాను ముఖ్యమంత్రి తుపానుబాధిత సహాయనిధికి రు 25 వేలను ఈ నెల 20 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు చెక్కు రూపంలో అందజేశారు. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. నీలకంఠ కూడా చెక్కు అందజేసేటపుడు అక్కడ వున్నారు.

రిజర్వు బ్యాంకు కార్యాచరణ పథకం

జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల పనిమెరుగుకు

బొంబాయి, జనవరి 23

జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుటకు రిజర్వు బ్యాంకు కొలనిర్ణయ కార్యాచరణ పథకాన్ని ప్రతిపాదించింది రిజర్వుబ్యాంకు లోని వ్యవసాయ పరపతి విభాగం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ. కె. బెనర్జీ విన్న ఇక్కడ తెలియజేశారు.

అఖిల భారత రాష్ట్ర సహకార బ్యాంకుల సమాఖ్య (1) వ వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ పై విషయాన్ని తెలియ చేశారు.

వ్యవసాయ పరపతి బోర్డు, వివిధ రాష్ట్రాల సహకార సంఘాల రిజిస్ట్రార్లను సంప్రదించి ఈ పథకాన్ని రూపొందించటం జరిగిందని అన్నారు. ఈ పథకం క్రింద 10 లేక 15 రాష్ట్రాలను చెందిన 4 కేంద్ర సహకార బ్యాంకుల యాజమాన్యాలు పనితీరును అధ్యయనం చేయటం జరుగుతుందని అన్నారు.

ఈ పథకం వల్ల వచ్చే జరీప్ సందర్భం నాటికి కొంత ప్రభావం ఏర్పడుతుందని అన్నారు.

రాజకీయ ఖైదీల విడుదలకు విజ్ఞప్తి

సంబూద్రిపాద్‌చే

తిరువనంతపురం, జనవరి 23

ఎన్నికలు జరిపేముందు, రాజకీయ ఖైదీల సందర్శిని విడుదల చేయాలని మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీఇ ఎం ఎస్. సంబూద్రిపాద్ నేడు ఎడుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇక్కడి ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూవ్యవకటనిస్వాతంత్ర్యంపై వార్తికలపై పాలుపున్నవారు పూర్తిగా తొలగించాలని అన్నారు. ఆ పరిస్థితులు ఏర్పడినప్పుడే ఎన్నికలు స్వేచ్ఛగాను, న్యాయంగాను వుండగలవని అన్నారు.

అంతకు ముందు నగరంలో జరిగిన ఊరేగింపును శ్రీ సంబూద్రిపాద్, శాసన సభ్యులు శ్రీ చక్కున్నిపన్నర్ నాయకత్వం వహించారు.

ఇంకా జైళ్ళలో ఉన్న వందలాది కమ్యూనిస్టు డిటెన్యూలు

తక్షణమే విడుదల చేయాలని ప్రధానికి శ్రీ చంద్ర రాజేశ్వరరావు లేఖ

న్యూఢిల్లీ, జనవరి 22

అత్యవసరపరిస్థితిసడలించినప్పటికీ ఇంకా జైళ్ళలో మగ్గుతున్న కమ్యూనిస్టు డిటెన్యూలలో ఒకేఒక్కరిని (అన్వర్ అలీఖాన్, హిమాచల్ ప్రదేశ్) ప్రభుత్వం విడుదల చేసిందని కమ్యూనిస్టుపార్టీ తెలిపింది.

ఈ విషయమై ప్రధాని శ్రీమతి గాంధీకి భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు నిన్న ఒక లేఖలో ఇలా పేర్కొన్నారు.

"మా పార్టీ నాయకులు కార్యకర్తలను పెద్ద సంఖ్యలో అరెస్టుచేసి నిర్బంధించారు. లోక్‌సభకు రానున్న ఎన్నికలలో మాపార్టీని ఇది శీఘ్రంగా దెబ్బ తీస్తుంది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో. వీరి సంఖ్య చాలా ఎక్కువగా వుంది."

"ఈ విషయాన్ని తక్షణమే చేపట్టి, అవసరమైనది చేయాలి" అని శ్రీ రాజేశ్వరరావు తెలిపారు. ఈ లేఖతోపాటు నిర్బంధింపబడిన కమ్యూనిస్టు కార్యకర్తల జాబితాను ఆయన పంపారు. "ఆర్.ఎస్.ఎస్. కు అనుకూలంగా ప్రచారం చేస్తున్నారనీ ఏ ఎర్ డి సభ్యులుకావలసిందిగా ప్రోత్సహిస్తున్నారనేవి నిరాధారమైన ఆరోపణలపై కూడా అరెస్టు చేయబడినవి తమ కార్యకర్తలున్నారని ఆయన చెప్పారు.

70 మంది డిటెన్యూలు

మీసా క్రింద అరెస్టయిన వారిలో ఇంకా 70 మంది కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు నిర్బంధంలో ఉన్నట్లు కమ్యూనిస్టు పార్టీ జాబితా తెలిపింది. ఇందులో కమ్యూనిస్టు శాసన సభ్యుడు శ్రీ వజ్లూర్ రహ్మాన్ అన్సారీ (నానాపూరా, ఉత్తర ప్రదేశ్) ఉన్నారు. ఆయన 1976 ఆగస్టు 12వ తేదీ నుండీ జైల్లో ఉన్నారు. మరికొంత మంది ఒకటి నుండి పదేళ్ళ సంవత్సరాలకుపైగా జైళ్ళలో ఉన్నారు. బీహార్‌లో ఒకరు దాదాపు పదేళ్ళనుండి ప్రారంభమయినప్పటి నుండి నిర్బంధింపబడి.

ఇటీవల అరెస్టు చేయబడిన వ్యక్తులలో అధికశాతం మంది కమ్యూనిస్టు కార్యకర్తలు సందర్భంగా బీహార్, పంజాబ్, మహారాష్ట్ర, హర్యానా, మధ్య ప్రదేశ్ లలో వందలాది కమ్యూనిస్టు కార్యకర్తలు రాష్ట్ర కమ్యూనిస్టు సమితుల నాయకులను మీసా, భారత రక్షణ నిబంధనల కింద అరెస్టు చేశారు. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 427 మంది అరెస్టు చేయబడ్డారు. వారంతా ఇంకా జైళ్ళలో ఉన్నారు.

1975 నుండి నిర్బంధం

బీహార్‌లో 1975 నుండి జైళ్ళలో ఉన్న వందలాది ట్రేడ్ యూనియన్ కార్యకర్తలున్నారు. మరి కొందరు జిల్లా స్థాయి నాయకులు 1976 నుండి జైళ్లలో ఉన్నారు.

మధ్యప్రదేశ్, బీహార్‌లలో 1976 నుండి నిర్బంధంలో ఉన్నవారిని గనులకు సంబంధించిన పారిశ్రామిక వివాదాల సందర్భంగా అరెస్టుచేసిన విషయంస్పష్టమే ఈ డాబితాలో కొందరు యువజన విద్యార్థి కార్యకర్తలు, గిరిజనులు ఉన్నారు.

భూ పోరాటంలో అరెస్టులు

కౌల్దారులను వెళ్ళగొట్టడానికి భూస్వాముల ప్రయత్నాలను వ్యతిరేకించిన వారిని, భూమి కోసం భూములులేనివారిని సమీకరిస్తున్న వారిని నిర్బంధించారు. ఇంకా రుణ విముక్తికి, వ్యవసాయ కార్మికులకనీస వేతనాల చట్టం అమలు కోసం పోరాడిన మరికొంతమందిని జైళ్లలో పెట్టారు. అనేక సందర్భాలలో పోలీసులు స్థానిక భూ స్వాములకు, మిరపతోట రాజకీయ శక్తులకూ పత్రాసుగా వ్యవహరించారు.

రీసెర్చి - కొన్ని సూచనలు

స్వానుభవం నేర్పిన, తెలుసుకొన్న విషయాలతో తృప్తి చెందుటలేదు. ఇంకొత్త విషయాలను తెలుసుకోవాలనియు, తెలుసుకొన్న విషయాలపై పునః పరిశీలన చేయాలనియు ఉవ్విళ్ళూరుతుంది. ఇందుకు విస్తృతమైన పరిశోధన అవసరం. ప

నర్సరావుపేట, చిలకలూరిపేటల ప్రభుత్వ ఉద్యోగులకు హెచ్.ఆర్.ఎ.

గుంటూరుజిల్లా ఎన్.జి.ఓ.ల అసోసియేషన్ విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, జనవరి 21

గుంటూరు జిల్లా నరసరావు పేట, చిలకలూరి పేటల జనాభా 60 వేలకు మించి వుండకు ఈ రెండుపట్టణాలలో పనిచేస్తున్న ప్రభుత్వోద్యోగులకు 7½ శాతం ఇంటి అద్దె అలవెన్సును వర్తింప చేయాలని ఆంధ్ర ప్రదేశ్ ఎన్.జి.ఓ. అసోసియేషన్, గుంటూరు బ్రాంచి 11 వ మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది.

మహాసభ యిటీవల రేపల్లెలో జరిగింది. జిల్లా బ్రాంచి అధ్యక్షులు శ్రీ జి. వి. రమణయ్య మహాసభకు అధ్యక్షత వహించారు.

రాష్ట్రఅసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బి. రామకృష్ణారావు మహాసభను ప్రారంభించారు. రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు శ్రీ యస్. కృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. రాజగోపాల్‌లు ప్రతినిధుల మధ్యలోంచి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, జీతాల పెంపుదల మున్నగు సమస్యలను వివరిస్తూ ప్రసంగించారు.

తీర్మానాలు

జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు లెదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఈ క్రింది తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగాఆమోదించింది.

పంచాయితీ టి. వి. అనుమతితో పని చేస్తున్న మినిస్టీరియల్ ఉద్యోగులకు సాంకేతిక సిబ్బందికి సమానంగా రిస్క్ అలవెన్సు యివ్వాలని, 1976 నవంబరులో జిల్లా కలెక్టరు గారు ఉద్యోగుల పెన్షన్‌లో ఘర్షనింటు చేయబడిన ఇంపోరీ ఉద్యోగులుగావున్న తారంపరి సర్వీసులను రెగ్యులరైజ్ చేసి, పర్మనెంటు చేయాలని, గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పని చేస్తున్న నర్సింగ్ సిబ్బందికి వేతన పట్టాన్ని వరంగల్‌లో నర్సింగ్ సిబ్బందికో సమానంగా హెచ్. ఆర్ ఎ.క్రింద్రాన్సిస్టివ్‌తో యివ్వాలని కోరుతూ మహాసభ తీర్మానించింది.

ఇంకా నాగార్జున సాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ గారి కంట్రోలులో వున్న అన్ని వర్క్‌సర్కిళ్ళలో పనిచేస్తున్న ఉద్యోగులకు కామన్ గ్రేడ్ లిస్టు ఏర్పరచాలని, ప్రభుత్వోద్యోగుల విద్యలందరకూ విశ్వవిద్యాలయాలవరకు ఉచిత విద్యా దోరణ అమలు జరపాలని, జ్యూడిషియల్ డిపార్టుమెంటులోని జాడీషియల్ సిబ్బందిలో సమానంగా టైపు రైటింగ్ అలవెన్సులోపాటు వేతనస్కేళ్లు సమానంగా వుంచాలని అదనంగా పెంచిన కరువుభత్యాన్ని నిర్బంధ పొదుపు పథకం నుంచి పునఃసంహరించాలని, ట్రాయింగ్ ఆఫర్లు స్థాయినుంచి పాస్ పుస్తకాలు వుంచి ఇతర స్థాయిలోని ఉద్యోగుల వేతనాలలోని నిర్వ్యత్యాసాలను వెంటనే సారికి ప్రభుత్వం సవరించాలని, అడ్మినిస్ట్రేటివ్‌ట్రిబ్యునల్ నిర్ణయాలను ప్రభుత్వశాఖలు కూడ వర్తింప చేయాలని కోరుతూ మహాసభ తీర్మానాలు చేసింది.

కుటుంబ నియంత్రణ అమలు జరిపిన ఉద్యోగులకు ప్రత్యేకపదుపాయాలను కలిగించుప్రభుత్వ జి.వో.ను ముందుకుతుందనియంత్రణను అమలుజరిపిన ఉద్యోగులందరికీ వర్తించవలయాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్లమండి తెచ్చిన సర్టిఫికెట్ చెల్లునట్లు నిబంధనను సవరించి ప్రభుత్వ గుర్తింపుపొందిన ఏడాకుల వద్దనుంచి తెచ్చినప్పటికీ అంగీకరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ తీర్మానించింది.

సాయంత్రం 6 గంటలకు 400 మందికో రేపల్లె ప్రధానవీధులలో ప్రదర్శన జరిగింది. అనంతరం జరిగిన బహిరంగసభకు శ్రీ బి. వి. రమణయ్య అధ్యక్షత వహించారు.

సమావేశంలో శ్రీయుతులు బి. వి. రామకృష్ణారావు, ఎం. నాగేంద్ర(జిల్లానాయకులు), కాయికృష్ణ (రాష్ట్ర నాయకులు), అతిథులు 20 అంశాల కార్యక్రమం, ఉద్యోగుల కర్తవ్యాన్ని గురించి ప్రసంగించారు. శ్రీ జి. నాంచారయ్య వందన సమర్పణ చేశారు.

రేపల్లె దీపాలయ కళాసమితి వారు "వేట బారతం" నాటికను, మునిసిపల్ బాలికల పాఠశాల విద్యార్థినులు 'నీరు పొయ్యకండి' నాటికను ప్రదర్శించారు.

జమారి వి. కె. ఎ. ఎ. వి. కె. సత్యనారాయణ బృంద సంగీత కచ్చేరి జరిగింది.

9 వ తారీఖున జరిగిన సమావేశంలో జిలా సంఘ అధ్యక్షులుగా శ్రీ జి. ఎ. రమణయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీ ఎం. నాగేంద్ర, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బి. సాంబిరెడ్డి, కోశాధికారిగా శ్రీ ఎం. అయ్యన్న రావు, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు బి. రామిరెడ్డి, ఎం. ప్రభాకరావు, ఎ.ఆనందరావులు, సంయుక్త కార్యదర్శులుగా శ్రీ యు. టి. కె. పంజికరావు, జి.నాగయ్య, ఎ. నాగేంద్ర రావులు ఎన్నికయ్యారు.

శ్రీ వి. బదరీనాథ్ వందన సమర్పణతో మహాసభలు ముగిశాయి.

భీమవరం ఆర్.టి.సి ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం

భీమవరం, జనవరి 22

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్.టి.సి. ఎంప్లాయీస్‌యూనియన్ భీమవరం బ్రాంచిజనరల్ బాడీ సమావేశం జరిగింది.

ఆ సందర్భం బహిరంగసభ జరిగింది. సభకు జిల్లా యూనియన్ అధ్యక్షులు శ్రీ మారెళ్ళ నరసింహారావు అధ్యక్షత వహించారు.

కేంద్ర అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వై. వి. రావు మాట్లాడుతూ ఎంప్లాయీస్ యూనియన్ పోరాటాల చరిత్ర వివరించారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. వి. రంగారావు మాట్లాడుతూ మజ్దూర్ యూనియన్, యజమానులతో లాబీలు పడి ఎంత వరకు దిగజారిపోయిందో వివరించారు.

ఫిబ్రవరిలో జరిగే రెఫరిండమ్‌లో మజ్దూర్ యూనియన్‌ను చిత్తుగాటడించి ఎంప్లాయీస్ యూనియన్‌కు అత్యధిక మెజారిటీతో విజయం చేకూర్చాలని బ్రాంచి అర్గనైజర్ శ్రీ కె. నారాయణరాజు, బ్రాంచి కోశాధికారి శ్రీ మధుసూదనరావు యూనియన్ కోశాధికారి శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ విత్తనాల ప్రభాకర రావు విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షులు మారెళ్ళ నరసింహారావు యూనియన్ నిర్మాణ కార్యక్రమాలను వివరంగా వివరించారు. [వి. వి]

మత్స్య కార్మికులకు 2 లోక్‌సభ సీట్లు

ప్రధాన మంత్రికి విజ్ఞప్తి

కాకినాడ, జనవరి 22

ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘ కార్యకర్తలు, ప్రముఖుల సమావేశం 20 వ తేదీన, జగన్నాథపురంలో జరిపి, శ్రీ పెనగంగు లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది.

ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాల నుంచి, సమాజ సంక్షేమ కార్యకర్తలు, ప్రముఖులు, ఈ సభలో పాల్గొని తమ అమూల్య సందేశాలనిచ్చారు. తక్షణం జాలూకా, జిల్లా స్థాయి సంఘాలను, నిర్మించి, మత్స్య పారిశ్రామికులకు ప్రాతినిధ్యం వహించే రాష్ట్ర సంఘాన్ని ఎన్నికల లోపునే నిర్మించడానికి ప్రతినిధులు నిర్ణయించారు.

మార్చిలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో, ఆంధ్రప్రదేశ్ నుంచి, కనీసం రెండు సీట్లు మత్స్యపారిశ్రామికులకు కేటాయించవలసిందని, ప్రధాన మంత్రిని అభ్యర్థిస్తూ తీర్మానించారు. అలాగే ప్రతిపక్ష పార్టీలు కూడ తమ అభ్యర్థులని నిర్ణయంలో మత్స్య పారిశ్రామికులకు తగు ప్రాతినిధ్యం ఇవ్వవలసిందిగా అభ్యర్థిస్తూ మరొక తీర్మానంలో కోరారు.

ఋణ విమోచన అర్హతనిస్తున్నను మత్స్య పారిశ్రామికులకు కూడ వర్తింపజేయ గలమని వాగ్దానం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ని, తక్షణం జి. వో. విడుదలచేయవలసిందిగాకూడా తీర్మానించారు.

పార్లమెంటు ఎన్నికలైనతరువాత, అఖిల భారత మత్స్య పారిశ్రామికుల మహాసభకు కాకినాడలో జరుపుటకు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్న పిదప. శ్రీ పెనగంగు లక్ష్మణరావు. శ్రీ ఎ. యన్. ఆర్. వర్మ, శ్రీ బి. పి. గోపాలరాజు, శ్రీ రామచంద్ర రావు. శ్రీ అంగాని వెంకటేశ్వరవర్మ శ్రీ నీలివిల్లి వీరభద్రరావుతో కూడి సం. 20 మందితో గల అఖిలభారత సభనిర్వహణ అహ్వాన సంఘాన్ని ఎన్నుకున్నారు (వి. వి.)

బొంబాయికి ప్రత్యేక రైలు

శ్రీ మద్ది రంగనాథశాయి విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జనవరి 22

బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లో విపరీతమైన రద్దీ ఉంటున్న దృష్ట్యా, బొంబాయికి అదనపు రవాణా సౌకర్యాలను కల్పించాలని రాష్ట్ర మంత్రి మండి పారిశ్రామిక, వ్యాపార వర్గాలు డి మాండ్ చేస్తున్న దృష్ట్యా, ఒక అదనపు రైలును ప్రవేశపెట్టాలని రాష్ట్ర జాలీక్య, పారిశ్రామిక మండలి సమాన్య రవాణా సబ్ కమిటీ చైర్మన్ శ్రీ మద్ది రంగనాథశాయి దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.

గొల్కొండ ఎక్స్‌ప్రెస్ మండి కొన్ని బోగీలు, పైగా మండి వచ్చే 37జనా, మద్రాస్ లేక పూరి-రేణిగుంట ఎక్స్‌ప్రెస్ మండి కొన్ని బోగీలు: సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ మండి కొన్ని బోగీలతో ఒక లింక్ ఎక్స్‌ప్రెస్‌ను ఏర్పాటు చేయాలని అయన కోరారు.

గుంటూరుకు వాణిజ్య ప్రాధాన్యత పెరగుతున్న దృష్ట్యా తూర్పు కోస్తా ఎక్స్‌ప్రెస్‌ను గుంటూరు వరకు పొడిగించాలని, గుంటూరు గుండా పూరి-రేణిగుంట ఎక్స్‌ప్రెస్‌ను మళ్ళించి, దానిని తిరుపతి వరకు పొడిగించాలని, తమిళనాడు, కర్నాటక, కేరళ ఎక్స్‌ప్రెస్, ఈస్ట్‌కోస్టు ఎక్స్‌ప్రెస్, మద్రాస్-జమ్మూ మెయిల్‌లోని ప్రథమ, ద్వితీయ తరగతులలో గుంటూరుకు కోటా అను నిర్ణయించాలని సూచించినట్లు శ్రీ రంగనాథ్ పేర్కొన్నారు.

నౌకా దళాలకు అధునిక నౌకలు

విశాఖపట్టణం, జనవరి 22

భారత నౌకా దళానికి త్వరలో ఆధునిక నౌకలను, ఆయుధాలను సమకూర్చడం జరుగుతుందని వైస్‌అడ్మిరల్ జె. కుర్వెట్‌జీ ఇక్కడ అన్నారు.

నావికా, సైన్య సేవ పతకాలను బహూకరిస్తున్న సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

రాగల కొద్ది సంవత్సరాల లోనే విశాఖపట్టణం అత్యంత ప్రధాన నౌకా స్థావరంగా రూపొందగలదని ఆయన అన్నారు.

కె. సి. కెనాల్ మరమ్మత్తుకు రు. 8 లక్షలు:

కడప కలెక్టర్ వెల్లడి

కడప, జనవరి 24

స్థానిక సిండికేట్ బ్యాంక్, జిల్లాగ్రామీణ కార్మిక యూనియన్‌లు ఈనెల 17 న సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉత్సవంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఏ యర్. సంజీవరెడ్డి చిన మామిడిపల్లి గ్రామానికి చెందిన 29 మంది చిన్న, మధ్యతరగతి రైతులకు, వ్యవసాయ కార్మికులకు రు. 58,400 విలువచేసే చెక్కులను పంపిణీ చేశారు.

అలాగే చినమామిడిపల్లిలో వ్యవసాయ సమాచార మార్పిడి క్లబ్‌కు కూడా ఆయన ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కుటుంబ నియంత్రణ పాటించే వారికి ఇళ్ళ స్థలాలు, భూమినట్టాలు, రుణాలనియివ్వడం జరుగుతుందని అన్నారు.

కె. సి. కెనాల్ మరమ్మత్తుకు రు. 8 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, డిసెంబరు 20 నుండి వంద డార్ ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభిస్తుందని ఆయన తెలిపారు.

కానపర్తి సర్పంచు శ్రీ జి. రంగారెడ్డి అధ్యక్షతవహిస్తూ, గ్రామాలలోని పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుటకు సిండికేట్ బ్యాంకు చేస్తున్న సేవలకు అభినందనలు తెలిపారు. కె. సి. కెనాల్ మరమ్మతులను వెంటనే చేపట్టాలని ఆయన జిల్లా అధికారులకు సూచించారు.

అనంతరం శ్రీ పి. రామశేషన్న, శ్రీ ఈశ్వరరెడ్డి తదితరులు మాట్లాడారు.

అంతకు ముందు సిండికేట్ బ్యాంకు మేనేజరు నివేదికను సమర్పించారు. వి. వి. ఎ. ఎ. ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ పని డి మొత్తంగా రు. 2200 చెక్కులను కలెక్టర్‌కు సమర్పించారు.

ఆ చెక్కులను తిరిగి సిండికేట్ బ్యాంకు మేనేజర్‌కు అందజేశారు.

బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ శ్రీ శర్మ కూడా మాట్లాడారు.

వంతెనకు శంకు స్థాపన

విజయపురి (ఉత్తరం) జనవరి 22

రాష్ట్ర ఏ. డిప్యూ. డి. మంత్రి శ్రీ దమ్మోలు వెంకట్రావు యిటీవల నల్గొండజిల్లా మోత్కూరు సమితి ప్రాంతంలోని ఆలేరు వాగుపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ వంతెన నిర్మాణంతో రామన్నపేట, సూర్యాపేట తాలూకాలు, వరంగల్ జిల్లాలోని జనగామ మహబూబాబాద్ తాలూకాలకు సరయిన రవాణా సౌకర్యాలు ఏర్పాటవుతాయి.

అనంతరం జరిగిన బహిరంగ సభలో మంత్రి శ్రీ దమ్మోలు వెంకట్రావు ప్రసంగిస్తూ నల్గొండ జిల్లాలో రోడ్ల నిర్వహణకు ఈ సంవత్సరం రు. 79 లక్షలు కేటాయించబడిం దన్నారు.

నల్గొండ జిల్లాలో మూడు వంతెనలు నిర్మించాలని తమ శాఖ యోచిస్తున్నదనీ ఒక్కొక్క దానికి రు. 20 లక్షలు ఖర్చు కావచ్చునని ఆయన అన్నారు. ఎక్సైజు శాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తంరావు సభకు అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మోదుగుడు వెంకటరెడ్డి అన్ని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం అభివృద్ధిచెందుతుందని శ్రీ రెడ్డి తెలిపారు.

తర్వాత మంత్రి శ్రీ దమ్మోలు వెంకట్రావు నాగార్జున గ్రామీణ బ్యాంకు మోత్కూరు బ్రాంచి మంజూరు చేసిన రు. 1.4 లక్షల రుణాన్ని 39 మందికి పంపిణీ చేశారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కోటేశ్వరలింగం వందన సమర్పణ చేశారు.

గుంటూరుజిల్లా రైతులకు శిస్తు రెమిషన్‌కై విజ్ఞప్తి

గుంటూరు, జనవరి 21

గుంటూరుజిల్లాలోని స్తులెమిషన్, తక్కావీ రుణాలు, అప్పులు వాయిదాచేసే రైతాంగాన్ని ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు శ్రీ పంచపాటి నాగిరెడ్డి (ఎం. ఎల్.సి.) ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆ ప్రకటనలో యీ క్రింది విధంగా కోరారు.

కృష్ణా, నిజాంపట్నం ప్రాంతంలోని మాగాణికి పూర్తి రెమిషన్, నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో అర్ధ రెమిషన్ అన్ని వ్యాపార పంటలపై పన్ను రెమిషన్ ఇచ్చి తక్కావీ రుణాలు, బ్యాంకు అప్పులు వాయిదా వేయాలి.

ఇటీవల సంభవించిన తుపానువల్ల, అంతకుముందు వర్షాభావం వల్ల కృష్ణా పశ్చిమ డెల్టాలో పంటలు దెబ్బతిని గడ్డికూడా కుళ్ళిపోయి పశువులకు స్థితి ఏర్పడింది.

వత్తి, పసుపు, వేరుశెనగ, మిర్చి లాంటి వాణిజ్య పంటలకు పెద్దఎత్తున నష్టం జరిగింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో వరి దిగుబడి సగానికి పడిపోయింది.

రైతులు ఎకరానికి రు. 3, 4 వేలు పెట్టుబడి పెట్టి నయా పైసా కూడా చేతికి రాక దయనీయ స్థితిలో పున్నారు.

జిల్లాలో పరిస్థితిని పరిశీలించుటకు పర్యటించిన మంత్రులు, ముఖ్యమంత్రి రు. 80 కోట్ల వరకు నష్టం జరిగిందని పత్రికా ప్రకటనలు కూడా చేశారు. కేంద్ర అధ్యయన బృందం కూడా అపార నష్టం జరిగిందని అంగీకరించింది.

ఈ ప్రకటనలు, హామీలు విని రైతులు, పేద వ్యవసాయ కార్మికులు సహాయం అందుతుందని కొండంత ఆశతో ఎదురు చూస్తున్నారు.

అయితే మంత్రుల ప్రకటనలకు భిన్నముగా అరికాడుల తర్వాలు వుంటున్నాయి.

తడిపిన ధాన్యాన్ని ప్రభుత్వ సంస్థలు కూడా కొనుగోలు చేయకపోలేదు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో రెండు, మూడు సంవత్సరాల నుండి కేసులు, అత్రకు సాగాలు విధించిన పెనాల్టీలు ఈ సంవత్సరమే చెల్లించాలని అధికారులు వసూళ్ళు ప్రారంభించారు. అప్పులు బకాయిలతో బ్యాంకులు వాయిదా నోటీసులు పంపుతున్నాయి.

పై వాస్తవ పరిస్థితులను దృష్టిలోకి తీసుకొని ప్రభుత్వం రైతులకు సహాయపడే విధంగా పూర్తి శిస్తు రెమిషన్ యిస్తూ, వాణిజ్యపన్నులు, తక్కావీ రుణాలు, బ్యాంకుల రుణాల వసూళ్ళను వాయిదా వేయడంతోనాటు, రెండో పంటకు అవసరమైన అప్పులను మంజూరు చేయాలని ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

జెర్మ్‌ప్లాస్‌మ్ సేకరణ కార్యక్రమం

న్యూఢిల్లీ, జనవరి 22

కాసర్‌గోడ్‌లోని సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్స్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ చేపట్టిన కాబ్బరి జెర్మ్‌ప్లాస్‌మ్ (బీజసారం) సేకరణ కార్యక్రమంపట్ల ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ ఆసక్తి కనబరుస్తున్నది.

ఇప్పటికి ఈ ఇన్‌స్టిట్యూట్‌లో 28 దేశాలకు చెందిన 82 రకాల జెర్మ్‌ప్లాస్‌మ్, 64 రకాల వన్యరకం జెర్మ్‌ప్లాస్‌మ్ ఉన్నాయి. ఇందులో సంకరజాతి జెర్మ్‌ప్లాస్‌మ్ రకాలు కూడా ఉన్నాయి.

జెర్మ్‌ప్లాస్‌మ్ బారీ స్థాయిలో ఉత్పత్తి జేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

రేడియో

మంగళవారం - జనవరి 25
శక 1898 మాఘ 5

హైదరాబాద్—ఎ

ప్రసారము I
6.00 వందేమాతరం, 6.10 భక్తిరంజని 6.55 వరంగల్ జిల్లా సమాచారలేఖ: 7.15 దైనందినం; 7.20 చిత్రసీమ. 8.30 పద్మజ, ఇందిర - గానం: 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II
11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 ప్రాథమిక పాఠశాలలకు: 12.20 హిందీ పాఠం 1.00 చిత్రసీమ 2.10 ఉన్నత పాఠశాలలకు 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III
5.15 సంగీత మధుర; 5.30 ఈ పాట నేర్చుకుందాం; 6.10 పద్యపారాయణం; 7.45 ఈనాటి విషయం; 8.00 సమాప్త పాటలు; 8.10 రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రావతరణ సందేశం - తెలుగు అనువరణతో సహా; 8.45 సంక్షేప పఠం - రూపకం; 9.30 కవి గోష్ఠి - జాతీయ కార్యక్రమం; 11.00 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I
6.55 వందేమాతరం, 6.05 దేశభక్తి గేయం; 6.10 భక్తిరంజని; 6.55 జిల్లా సమాచారాలేఖ; 7.45 ఒక్కొక్క పేజీ; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II
11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 ఎమ్ వి. సత్యనారాయణరావు - వయోలిన్; 1.00 పొన్నా బొగడ 1.05 చిత్రతరంగిణి; 2.10 ఉన్నత పాఠశాలలకు: 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III
5.15 యువవాణి: 5.30 సంగీత శిక్షణ (దేశభక్తి గేయం): 5.45 హిందీ పాఠం; 6.30 యువవాణి: 8.00 దేశభక్తిగేయాలు; 8.15 రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రావతరణ సందేశం - తెలుగు అనువరణతో సహా: 9.15 స్పాట్ లైట్: 9.30 కవి గోష్ఠి - జాతీయ సంగీత కార్యక్రమం; 11.00 ప్రసార సమాప్తి.

విజయవంతంగా ప్రదర్శించబడుతోంది
విజయవాడ - కనకదుర్గా
(ప్రతి రోజూ మధ్యాహ్నం 12 గంటలకు)
శ్రీ లీలామహల్ (ఎ సి.)
విశాఖపట్నం
(ప్రతిరోజూ 3 ఆటలు)
అమోల్ పాలేకర్ జరీనా నటించిన
రాజశ్రీ ప్రొడక్షన్స్ (ప్రై) లిమిటెడ్ సమర్పించు
చిత్‌చోర్
సినిమాస్కోప్ కలర్
బ్యానర్: తారాచంద్ బర్జాత్యా
దర్శకత్వం: బాసు ఛటర్జీ
సంగీతం: రవీంద్ర జైన్
రాజశ్రీ పిక్చర్స్ (ప్రై) లిమిటెడ్

జ్యోతిసాంట్ ఆర్ట్ థియేటర్స్
రంభ ఊర్వశి మేనక
26 విడుదల!
ఉదయం ఆటతో!
LAKSHMI PLUS
A
లక్ష్మీ ఫిలింస్
నిర్మాత మారంశెట్టి చంద్రశేఖర్ దర్శకత్వం పాలంకి బాలాజీ

రుణాల వసూలు వాయిదాకై విజ్ఞప్తి

అసిఫాబాద్ తాలూకా వ్యవసాయ కార్మికమహాసభ తీర్మానం

అసిఫాబాద్, జనవరి 21

అసిఫాబాద్ తాలూకాలో వున్న, రాబీ పంటలు పండక రైతులు అనేక బాధలకు గురి అవుతున్నారని, గనుక ప్రభుత్వం అన్ని రకాల అప్పుల వసూళ్ళను నిలుపదికంగా వాయిదా వేయాలని కోరుతూ ఈనెల 17వ తేదీన అదిలాబాద్ జిల్లా అసిఫాబాద్ తాలూకా బట్వాన్‌పల్లి గ్రామంలో జరిగిన తాలూకా వ్యవసాయ కార్మిక మహాసభ తీర్మానించింది.

మహాసభకు 40 గ్రామాల నుండి 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

సభకుముందు జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ పి. నర్సయ్య అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.

మహాసభకు శ్రీ బి. పెంటయ్య అధ్యక్షత వహించారు.

మృతవీరులకు సంతాపాన్ని తెలియజేస్తూ శ్రీ పి. నర్సయ్య ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ప్రతినిధులు రెండు నిమిషాలు మౌనం పాటించి ఆమోదించారు.

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బి. నారాయణ. తాలూకాలో వ్యవసాయ కార్మికసంఘ కార్యకలాపాలపై నివేదికను సమర్పించారు. తర్వాత శ్రీయుతులు ఆర్. అక్కయ్య, ఇదునూరి బాలయ్య, రత్నం రాజం, బి. బొంద్యాల, జె రామస్వామి, ప్రభృతులు పాల్గొన్నారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నర్సయ్య మాట్లాడుతూ 20 అంశాల ఆర్థిక కార్యక్రమం జరిగేందుకు వ్యవసాయ కార్మిక సంఘాన్ని పటిష్టవంతంగానిర్మించుకోవాలని కోరారు.

జిల్లా యువజన సమాఖ్యసహాయ కార్యదర్శి శ్రీ జి. మల్లేశు, తాలూకా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ బాపు సందేశాలు యిచ్చారు.

ఆ తరువాత నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా శ్రీ పి. పెంటయ్య ఉపాధ్యక్షులుగా శ్రీ జె. రామస్వామి, కార్యదర్శిగా శ్రీ బి నారాయణ సహాయ కార్యదర్శిగా శ్రీ జి. లింగయ్య మరో 15 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు.

అసిఫాబాద్ తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి, వ్యవసాయ కార్మికులకు వసతులు కల్పించాలని, సహకార సంఘాల ద్వారా ఋణ సదుపాయం కలుగచేయాలని సభ తీర్మానించింది.

గ్రామాలలో రహదార్ల స్థితి అధ్వాన్నంగా వుంది గనుక బట్వాన్ ఎల్లై, పెడక పల్లెకి రహదారులు బాగు చేయించాలని వ్యవసాయ కార్మికుల వేతన పట్టాన్ని వెంటనే అమలు జరపాలని కూడా సభ తీర్మానించింది.

ఆ తర్వాత గ్రామంలో 3 వందలమందితో ఊరేగింపు జరిగింది.

రాత్రి 7 గంటలకు శ్రీ బి. నారాయణ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ బి. గంగారాం, గురజాల సర్పంచ్ శ్రీ బి. పెంటయ్య, శ్రీ మల్లేశు, శ్రీ ఎ. బాపు, శ్రీ పి. నర్సయ్య ప్రభృతులు ప్రసంగించారు

పైరు మొలకెత్తునప్పటి నుంచీ—



సుమిథియాన్, ఫ్యురడాన్, డాయ్‌ఫోలటాన్‌లతో-పరి పైరును రక్షించండి. పంట తెగుళ్ళను నిర్మూలించి మీకు అధిక లాభాలను పెంపొందించేందుకు తోడ్పడుతుంది.

SUMITHION is the registered trade mark of Sumitomo Chemical Company Limited, Osaka, Japan

fmc furadan IS A REGISTERED TRADEMARK OF FMC CORPORATION

PATENT NUMBER 97322 OF FMC CORPORATION

DIFOLATAN is the Registered Trade Mark of Chevron Chemical Company, San Francisco, California, U.S.A., for a sulphenimide fungicide

RALLIS TATA FISON PESTICIDES

సుమిథియాన్ 50 ఇసి
సోకిన వెంటనే కీటకాలను నిర్మూలించే స్పార్శిక కీటకనాశని. అయినప్పటికీ మనుష్యులకు, కోళ్ళకు మరియు పశువులకు సురక్షితమైనది.

ఫ్యురడాన్ 3జి
కీటకాలు, తెగుళ్ళ నుంచీ పరిరక్షణకు ఉంచేందుకు ప్రత్యేకంగా ఫార్ములేటీ చేయబడిన కీటకనాశిని. విస్తృత పరిధి చర్యగలిగి దీర్ఘకాలం నిలచియుండే తొలిచే పురుగులు, ఆకులు నములు పురుగులను గూడా నాశనం చేస్తుంది. గింజలకి పూతగా గూడా వాడవచ్చును

డాయ్‌ఫోలటాన్ 80 డబ్ల్యు
విస్తృత పరిధి చర్యగల, ఆర్గానిక్ (నాన్-మెటాలిక్) బూజునాశని, అద్భుతమైన 'అంటిపెట్టుకునే' చర్యగలది. 100కి పైగా బూజు తెగుళ్ళను నిర్మూలిస్తుంది గింజలకి పూతగా గూడా వాడవచ్చును

వ్యాపార వివరాలకోసం ఈ విడుదలకు వ్రాయండి

రాల్లీస్ ఇండియా లి.
ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్
320, లింగి చెట్టి స్ట్రీట్, మద్రాసు 600 001

ఎయిర్ ఫోర్స్ స్టేషన్
సూర్యలంక : బాపట్ల

సూర్యలంకలోని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రాంతం అంతా (మినహాయించిన ప్రాంతం తప్ప) 1977-78 సంవత్సరానికి జాతీయాటలు కొట్టుకొనుట, కుంకుడు చెట్లు, జీడి చెట్ల పంపకం అనుభవించు హక్కును [illegible]-77 [illegible] 10 గంటలకు మెయిన్ గార్డు రూం వద్ద బహిరంగ వేలంలో అమ్ముబడును. అభిలాషగల పాటదారులు షరతులు, నిబంధనలు, ఇతర వివరాలు సూర్యలంక ఎయిర్ ఫోర్స్ స్టేషన్ ఎస్. ఎ. డి. ఓ నుంచి పొందవచ్చును. పాటదారులు తెలియజేయండిన స్థలంలో పాట సమయానికి చేరుకోవాలి.

DAVP 684 (495) 76

విశాఖపట్నం పోర్టు ట్రస్ట్
టెండరు నోటీసు

"సి. ఇ. ఎస్. ఎస్. వర్షనల్‌కు పోర్టు ప్రాంతంలో వాటర్ పట్లయి, గానిటరీ, డ్రైనేజ్,రోడ్లు మొదలగునాటితో పైపు 11 క్వార్టర్లు 24 యూనిట్ల నిర్మాణము" చేయుటకు నిర్ణీత పారములో పీలుచేసిన టెండర్లు అనుభవముగల కాంట్రాక్టర్ల నుండి 10.2.77 సాయంత్రం 3.00 గంటల వరకు కొరబడుచున్నవి (ఎస్టిమేషన్ మొత్తం రు. 6,30,433/.) టెండర్లు అదేరోజు సాయంత్రము 3.00 గంటల తర్వాత తెరువబడును. టెండరు డాక్యుమెంట్లు 9.2.77 వరకు ఆఫీసు పనివేళలలో మాత్రమే జారీ చేయబడ